Rged N.o 92

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Es 1926

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	పైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడునెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 17 సంచిక 309 • హైదరాబాదు 7—10—1964 బుధవారం • 4 పేజీలు 7 పైసలు

100276

కొలంబో ప్రతిపాదనల ఆశయ 'వైషల్యం' పట్ల నాసర్ అందోళన

ముఖాముఖి సంప్రదింపులద్వారా భారత - పాకిస్తాన్ విభేదాల శాంతియుత పరిష్కారంపట్ల ఆశాభావం

భారత్-అరబ్ దేశాలమధ్య సహకార విస్తృతీకరణకు అధినేతల నిశ్చయం

కైరో, అక్టోబరు 6

కొలంబో ప్రతిపాదనల ప్రాతిపదికగా చైనా - భారత సరిహద్దు సంఘర్షణపై సంప్రదింపులు జరగడానికి సాధ్యం కానందుకు ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ఆందోళనను తెలియజేశారు. ఈ వివాదం శాంతియుతంగా పరిష్కారం కావాలన్న ప్రయోజనంవృష్ట్యా మిత్రదేశాలు ఇతోధిక ప్రయత్నాలు చేయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపర్చారు. ఏదేశం విషయములోనైనా సరే, సరిహద్దు వివాదాలను, ఆయుధ ప్రయోగాలకు పాల్పడకుండా సంప్రదింపులద్వారా పరిష్కారం చేసుకోవాలన్న దృఢవిశ్వాసాన్ని ప్రధాని శాస్త్రి, నాసర్ లు తమసంయుక్త ప్రకటనలో అభివ్యక్త పర్చారు.

భారత ప్రధాన మంత్రి లాల్ బహదుర్ శాస్త్రి ఐక్య అరబ్ రిపబ్లిక్ లో అధికార పర్యటన పూర్తి చేసుకున్న తర్వాత ఈ సంయుక్త ప్రకటన జారీ చేయబడినది.

ఎట్టి విదేశీజోక్యం లేకుండా, భారత-పాకిస్తాన్ లమధ్యముఖాముఖ సంప్రదింపుల ద్వారా ఉభయదేశాల మధ్యగల విభేదాలను పరిష్కారము కాగలదన్న ఆశాభావాన్ని వారు వ్యక్తపర్చారు.

నిర్దిష్టమైన అలీన విధానముపట్ల శాంతియుత సహజీవన సూత్రాలపట్ల అధ్యక్షుడు నాసర్, ప్రధాని శాస్త్రి తమ విశ్వాసాన్ని పునః ప్రకటించారు. పరస్పర సార్వభౌమ్యాధికారాన్ని ప్రాదేశిక సమగ్రతను దేశాలు గౌరవించుకోవాలని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రపంచంలోని ఉద్రిక్తతలను ఇతోధికంగా తగ్గించడానికి, శాంతి స్థాపక శక్తులను పటిష్టం చేయడానికి అలీన రాజ్యాల సమావేశం ఏర్పాటు చేయడము దోహదకారిఅని వారు హర్షాన్ని వెలిబుచ్చారు.

అరబ్ ప్రజల సమైక్యతా సాధనకై అరబ్ రాజ్యాలు గైకొన్న చర్యలను ప్రధాని శాస్త్రి అభినందించారు.

పాలస్తీనా సమస్య మరియు జోర్డాన్ నదీ జలాల సమస్య పశ్చిమ ఆసియా శాంతికి ముప్పు కల్గిస్తాయన్న విషయంతో శ్రీ శాస్త్రి అంగీకరించారు.

చైనా - భారత సరిహద్దు వివాదంలోని ఇటీవలి పరిణామాలను నాసర్, శాస్త్రిలు సమీక్షించారు. కొలంబో ప్రతిపాదనలను ఇండియాఆమోదించినదని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు.

మానవజాతి మనుగడకు, శాంతి స్థాపనకు, జాతి ప్రగతికి అంతర్జాతీయ ఆజ్ఞాయిపీ క్రింద సంపూర్ణనిరాయుధీకరణ అత్యంత ప్రధానమని వారు పేర్కొన్నారు.

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడిక భూగర్భ పరీక్షలకు కూడా వర్తింపజేయాలని వారు అభిప్రాయపడ్డారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ ఇండియాల మధ్య ప్రస్తుతం గల సన్నిహిత సహకారాన్ని అన్ని రంగాలకూ విస్తృతం చేసుకోవాలన్న దృఢనిశ్చయాన్ని వెలిబుచ్చారు. పర్యాణాళికాబద్ధంగాగతదశాబ్దిలో ఇండియా సాధించిన ప్రగతిని నాసర్ అభినందించారు.

బియ్యపు దుకాణాల వర్తకుల నూతన సంఘం ఏర్పాటు

సికింద్రాబాదు, కంటోన్మెంటుకు

హైదరాబాదు, అక్టోబర్ 6

సికింద్రాబాదు, కంటోన్మెంటు ప్రాంతంలో ప్రభుత్వ నిర్వహణలో ఉన్నటువంటి బియ్యపు దుకాణాల వర్తకుల సంఘ సమావేశం టోకు వర్తకుల సిండికేట్ హాల్ లో ఈ సంఘము యొక్క ఉపాధ్యక్షుడు శ్రీ పుల్లయ్య అధ్యక్షతన జరిగింది.

సంఘం కార్యవర్గ సభ్యులుగా దిగువవారు ఎన్నికైనారు.

శ్రీ కె. సత్యనారాయణ [శాసన సభ్యుడు] అధ్యక్షుడు, శ్రీ బి. హరిలాల్ ఉపాధ్యక్షుడు, ఖండారి సత్యనారాయణ కార్యదర్శి, కె. జంగారెడ్డి, డి. శాంతాచంద్ సంయుక్త కార్యదర్శులు, టి. రాములు కోశాధికారిగా ఎన్నికైనారు.

కార్యవర్గసభ్యులుగా శ్రీయుతులు బి హరక్ చంద్, పద్మ జగీశ్వరరావు, మంగిలాల్, జి. మురళి, ఆర్. భూమయ్య, చిట్టి రాజయ్య, ఏ. కృష్ణమూర్తి, గోలి శంకరయ్య ఎన్నికయినారు. శ్రీ పుల్లయ్య, యం. శ్రీనివాసం సలహాదారులుగా వ్యవహరిస్తారు.

క్రికెట్ మ్యాచ్:

భారత జట్టుకు ప్రమాద స్థితి:

24 పరుగులకే 4 వికెట్లు నష్టం

మద్రాసు, అక్టోబరు 6

నేడు నాలుగవ రోజు యిక్కడ భారత - ఆస్ట్రేలియా క్రికెట్ జట్ల మధ్య జరుగుచున్న క్రికెట్ టెస్టు పోటీలో ఆట ఆఖరయ్యేసరికి ఆస్ట్రేలియా జట్టు నాలుగు భారతీయ వికెట్లను 24 పరుగులకే పడగొట్టి, 284 పరుగులఆధిక్యంతో విజృంభణస్థాయిలో నున్నది.

కానీ, లంచివేళకు ఆస్ట్రేలియా తన రెండవ ఇన్నింగ్స్ లో 297 పరుగులకు 6 వికెట్లను కోల్పోయి పోటీలో ఓడిపోయే పరిస్థితిలో ఉండినది కడపటి వరుగురు ఆస్ట్రేలియా ఆటగాళ్లు వైవర్స్, మార్టిన్, మెకంజీ మరియు గ్రాంట్ విజృంభించి 150 నిమిషాలలో 160 పరుగులు చేసి తమ జట్టు స్కోరును 297 కు తీసుకువెళ్లారు.

మొదటి మూడు రోజులు సుస్థిర స్థానములో ఉన్న భారతీయ జట్టు నేడు తన రెండవ ఇన్నింగ్సులో 24 పరుగులకే నాలుగువికెట్లనుకోల్పోయి అతి ప్రమాద పరిస్థితిలో నున్నది.

భారతీయ లాలు నడ్కర్ణి 91 పరుగులిచ్చి 6 ఆస్ట్రేలియా వికెట్లు తీసుకొన్నాడు. మొత్తము ఆటమీద 122పరుగులకు 11వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా జట్టు నాయకుడు లారి అతి నెమ్మదైనతముగా 77 పరుగులతో తనజట్టులో అందరికన్న అధికముగా పరుగులు సాధించినవాడయ్యాడు.

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్	211
ఇండియా మొదటి ఇన్నింగ్స్	276
ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్:	
సిబ్బన్ రన్ఔట్	77
లారీ సి సుర్తి బి నడ్కర్ణి	41
టిల్లీ బి నడ్కర్ణి	0
బర్జు ఎల్ బిడబ్ల్యు బి నడ్కర్ణి	60
బూత్ సి ఇందర్ జీత్ బి దురాని	29
రెడ్ పాత్ సి ఇందర్ జీత్ బి నడ్కర్ణి	0
వైవర్స్ సి పటౌడి బి నడ్కర్ణి	74
మార్టిన్ సి నడ్కర్ణి బి రంజనే	80
మెకంజీ సి సర్దేశాయ్ బి రంజనే	27
గ్రాంట్ సి హనుమంత్ బి నడ్కర్ణి	12
హాక్ నాట్ ఔట్	1
ఎక్స్ట్రాలు	37
మొత్తం	397

వికెట్ల పతనము: 1-91, 2-91, 3-175, 4-28, 5-282, 6-287, 7-301 8-374, 9-392.

బౌలింగ్

రంజనే	12-1-53-2
జయసింహ	9-2-18-0
నడ్కర్ణి	54-4-21-91-6
దురాని	40-9-102-1
క్రిషన్	33-13-91-0
బోర్డే	5-2-10-0

ఇండియా రెండవ ఇన్నింగ్స్:-

జయసింహ బి మెకంజీ	0
ఇందర్ జీత్ సింగ్ బి హాక్	0
సర్దేశాయ్ సి రెడ్ పాత్ బి మార్టిన్	14
మంజేకర్ నాట్ ఔట్	8
క్రిషన్ సింగ్ బి మెకంజీ	1
హనుమంత్ సింగ్ నాట్ ఔట్	0
ఎక్స్ట్రాలు	1
మొత్తం నాలుగు వికెట్లకు	24

వికెట్ల పతనము:- 1-0, 2-4, 3-23, 4-24.

నెహ్రూ స్మారక నిధి

గోలకొండపత్రిక "నెహ్రూ స్మారక నిధి"కి విరాళాలను సేకరిస్తున్నది. ఈ నిధికి విరాళాలు ఒక రూపాయికి తక్కువ కాకుండాపంపాలి. మాపత్రికకు చేరిన విరాళాలు వారం వారం "రాష్ట్రనిధి"కి పంపబడుతాయి. విరాళాలు పంపిన వారిపేర్లు ప్రతి ఆదివారం "గోలకొండ పత్రిక"లో ప్రచురించబడుతవి.

—సంపాదకుడు

కాశ్మీర్ ప్రభుత్వం పట్ల కేంద్రం పూర్తి విశ్వాసం

హోం మంత్రి శ్రీ నందా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 6

జి. ఎం. సాదిఖ్ ప్రధానిత్వానగల జమ్మూ-కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ విశ్వాసము ఉన్నదని కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీ లాల్ నందా నేడు ప్రకటించారు.

రాష్ట్ర వ్యవహారాల్ని గురించి పి.టి.ఐ. విలేఖరితో మాట్లాడుతూ శ్రీ నందా జాతీయ మహాసభ సభ్యులమధ్య సంబంధాలు కలుషితంకారాదని తాను ఆతురత పడుతున్నాననీ వారు సమరసభావంతో పనిచేయాలనీ అన్నారు.

అతివృష్టిపల్లఇల్లుకూలి 4 గురి మృతి

హైదరాబాదు, అక్టోబర్ 6

అతి వృష్టి వల్ల గుంటూరు జిల్లాలోని చినకూరపాడు గ్రామంలో సెప్టెంబరు 28నాడు ఒక ఇల్లు కూలిపోయిన కారణముగా నలుగురు మరణించినట్టు అలస్యంగా నేడిక్కడికి అందిన అధికార సమాచారం తెలుపుతున్నది. మరణించినవారిలో ముగ్గురుపిల్లలుకూడాఉన్నారు.

రాష్ట్రపతి నగర ఆగమనం

హైదరాబాదు, అక్టోబరు 6

రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈ నెల 14,15 తేదీలు ఇక్కడ ఉంటారు.

పాకిస్తాన్ కు ప్రధాని కృశ్చేవ్ హితబోధ

భారత్‌తో మైత్రీ సంబంధాలను మెరుగు పర్చుకోవాలని, విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని హితవు

మాస్కో, అక్టోబర్ 6

పాకిస్తాన్ మరియు భారతదేశము తమ విభేదాలను శాంతియుతముగా పరిష్కారం చేసుకోవాలని సోవియట్ ప్రధాన మంత్రి శ్రీ కృశ్చేవ్ తనను ఇటీవల కలుసుకున్న పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ ప్రతినిధివర్గానికి చెప్పినట్లు భావించబడుతున్నది.

సాంస్కృతికంగా, సాంప్రదాయకంగా, చారిత్రికంగా, భాషాసంబంధముగా, భారత-పాకిస్తాన్ మధ్య నెలకొన్న సన్నిహిత సంబంధాలను గురించి మరియు వాటిని పటిష్టం చేసుకొని, అభివృద్ధి పర్చుకోవాల్సిన అవశ్యకత గురించి శ్రీ కృశ్చేవ్ గట్టిగా చెప్పినట్లు విశ్వసించబడుతున్నది.

పశ్చిమ రాజ్యాలతో సైనిక ఒడంబడికలవల్ల కొత్తగా స్వాతంత్రమయిన, వర్ధమాన దేశాలు ప్రయోజనం పొందజాలవని కృశ్చేవ్ వారికి చెప్పినట్లు తెలుస్తున్నది. ఇండియా మహత్తర దేశమని కృశ్చేవ్ వారికి చెప్పారు ఆ దేశంతో సన్నిహితమైన సంబంధాలను, మైత్రీ బంధాలను పాకిస్తాన్ పటిష్టంచేసుకోవాలని ఆయన వారికి గట్టిగా నచ్చచెప్పారు. కాశ్మీరు భారత దేశ అంతర్భాగమని సోవియట్ వైఖరి విస్పష్టపరచబడిందని అభిజ్ఞులు తెలుపుతున్నాయి.

భారతీయులు అల్పబుద్ధులట

ఇండియా అంటే ఆసియా ఆఫ్రికా దేశాలకు విశ్వాసమేలేదని "పాక్ మేధావుల సదస్సు"లో అయూబ్ ఖాన్ వాచాలత్వం

కరాచీ, అక్టోబర్ 6

భారతీయులు అల్పబుద్ధులనీ వారికి రాజనీతి లోకజ్ఞతలేదనీ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ "పాకిస్తాన్ మేధావుల సదస్సు" లో తన అభిప్రాయాన్ని ప్రకటించి విజ్ఞతను వెల్లడించుకున్నాడు.

లాహోర్ లో ఈ పాకిస్తాన్ మేధావుల సదస్సు జరిగింది. భారతీయ నాయకత్వంపట్లగాని భారతీయ లక్ష్యాలపట్లగాని ఆసియా దేశాలకు నేటికీ విశ్వాసంలేదని అయూబ్ ఖాన్ భావించాడు. భారతదేశం కనుక లోకజ్ఞతతో రాజనీతి కలిగి ప్రవర్తిస్తే ఈపరిస్థితి ఉండేదికాదని అయూబ్ ఖాన్-పాపం-జాలిపడ్డాడు.

భారతీయులకు హృదయ వైశాల్యం లేదనీ వారు అల్పబుద్ధులనీ ఇటు వంటి పదాలు వాడవలసివచ్చినందుకు చింతిస్తున్నానుగాని ఉన్న పరిస్థితి అది అనీ జనరల్ అయూబ్ ఖాన్ అన్నారు.

"ఈ నాడు భారతదేశం పరిస్థితి చూడండి. భారతదేశానికి అమెరికా నుండి, బ్రిటన్ నుండి, రష్యా నుండి భారీయెత్తున సహాయం లభిస్తున్నది. కాని ఇండియా బ్రతుకవలసిన దేవరితో? ఆసియా ఆఫ్రికా దేశాలతో కదా! మరి భారతదేశం చేత ఆసియా ఆఫ్రికాదేశాలకేమి విశ్వాసంఉంటుంది, ఏమి గౌరవం ఉంటుంది? పాకిస్తాన్ పట్ల ఇండియా ప్రవర్తనమట్టి ఈ పరిస్థితి మరింత స్పష్టమైంది" అని అయూబ్ ఖాన్ వ్యాఖ్యానించాడు.

వరదదెబ్బతిన్న ప్రాంతాలలో శిస్తు రెమిషన్

హైదరాబాద్, అక్టోబర్ 6

ఆంధ్రప్రదేశ్ లో ఇటీవలి వరదలవల్ల నష్టపడిన ప్రాంతాలందు తక్కావీమరియు భూమిశిస్తుబకాయిలకు రెమిషన్ ఇస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఇంకా ఈ వరదలవల్ల నష్టం ఎంతో అంచనావేయబడలేదు. వరద బాధితులకు తత్కాలసాహాయ్యంకలిగించేనిమిత్తం రాష్ట్రప్రభుత్వం ఇట్టి నిర్ణయాన్ని తీసుకున్నదని రివెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నిన్న పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ఒక్క వనపర్తి జిల్లాలోనే వరదల వల్ల రు. 1.2 కోట్లనష్టం కల్గిందని ఈ మంత్రి తెప్పారు. వనపర్తి తాలూకాలో మూడుకోట్లల్లో 18 అంగుళాల వర్షం కురిసింది. ఈ వరదలవల్ల 10 ఎకరాల భూమి సేద్య యోగ్యము కాకుండాపోయింది. రేవేల ఎకరాలలో పంటచేలు చెడిపోయాయి. వేయ్యి ఇండ్లుకూలాయి.

హైదరాబాద్, అక్టోబర్ 6

ముస్తాయిద్ పుర మండల కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ వి. వెంటయ్య ఈవిధముగా ప్రకటిస్తున్నారు:-

"సెప్టెంబరు 28 వ తేదీన ఒకస్థానిక దిన పత్రికలో నేను సెప్టెంబరు 25 వ తేదీన బ్యాంక్ రోడ్డులోని సెంట్రల్ బ్యాంకు యెదుట సత్యాగ్రహములో పాల్గొన్నట్లు ఒక వార్త ప్రచురింపబడినది. నేనీ సత్యాగ్రహములో పాల్గొనలేదు. ఈ సత్యాగ్రహముతో నాకెలాటి సంబంధమూ లేదు."

నాణాలను వేరుచేసే విశిష్ట యంత్రం

లండన్, అక్టోబరు 6

వేరు రకాల నాణాలను వేటికి వాటిని విడదీసి, ఏ నాణాలు ఎన్ని ఉన్నవీ లెక్కకట్టి, వాటి విలువను తేల్చే ఖాతా యంత్రాన్ని ఇలియట్ ఆటోమేషన్ కంపెనీ రూపొందించినది. ఈ యంత్రము 8 గంటలలో 2న్నర లక్షల నాణాల లెక్క తేల్చుతుంది. అంతేకాక ఆయానాణాల మొత్తాలను నమోదు చేస్తుంది. బ్యాంక్ నోట్లు, టోకెన్ లూ ట్రాన్సాక్షన్ల వివరాలను నమోదుచేసి వాటి విలువను మొత్తములో చేర్చుతుంది.

యంత్రానికి ఒకవైపునుంచి ఒక్కోసారి 500 నాణాలను పంపితే వాటిలెక్కపెట్టివేటికి వాటిని వేరుగా మరోవైపు నుంచి పంపుతుంది కూడా.

అలీన రాజ్యాల తొలి కార్యాచరణ సమావేశం

కైరో, అక్టోబర్ 6

అలీన రాజ్యాల శిఖరాగ్ర మహాసభ తొలి కార్యాచరణ సమావేశం ఈ ఉదయం కైరో యూనివర్సిటీలో ప్రారంభమైంది. కాంగో అధ్యక్షుడు మోయిసేపోంబే కైరోకు వచ్చాడనీ అయితే అతనికి స్వాగతం ఇవ్వబడలేదనీ తెలిసిన వార్తఅనేకమంది ప్రతినిధుల్ని విభ్రాంత పరిచింది.

అంతర్జాతీయపరిస్థితిపరిశీలన చేపట్టబడిననేటి సమావేశంలో ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో తొలి ఉపన్యాసకుడు, మార్షల్ టిటో, టునీషియా అధ్యక్షుడు హబీబ్ బోర్గిబా, లావోస్ ప్రధాని పిన్సౌవన్నఫామా, ఇరాక్ అధ్యక్షుడు అబ్దుల్ సలాం ఆరిఫ్ కూడా ప్రసంగించారు.

నేడు ప్రెసిడెంట్ సుకర్నో సైనిక దుస్తుల్లోనే హాజరయినాడు.

భారతదేశం వలసవాదంపై ఇండియా ప్రతిపాదనకు రాజకీయ కమిటీ ఏకగ్రీవామోదం

కైరో, అక్టోబర్ 6

"వలస వాదం" అంశంపై సమావేశపు తుది తీర్మానానికి ప్రాతిపదికగా ఆ విషయమై ఇండియా సూచించిన ప్రతిపాదనలనుఅలీన రాజ్యాల సమావేశపు రాజకీయ కమిటీ నేడు ఏకగ్రీవముగా ఆమోదించినది.

విదేశాంగ మంత్రుల సన్నాహక సమావేశం నుండి రూపొందిన ఈ ప్రధాన కమిటీ రెండు ఉపసంఘాలుగా ఏర్పాటు చేయబడినది.

ఒకటి అంతర్జాతీయ స్థితి, వలసవాదముపై చర్చించడం, రెండవది శాంతియుత సహజీవనం, సైనిక ఒప్పందాలు మరియు ముసాయిదా ఎజెండాలోని ఇతర అంశాలను చర్చించడానికి నిర్దేశించ బడినది.

అంతర్జాతీయ సమస్యలు మరియు వలస వాదంపై ఇండియా సమర్పించిన ముసాయిదా ప్రతిపాదనలనుతొలి ఉపసంఘం ఆమోదించినది.

శాంతియుత సహజీవనంపై యుగోస్లేవియాసమర్పించిన ప్రతిపాదనలను రెండవ ఉప సంఘం ఆమోదించినది. రెండు ఉప సంఘాల్లోనూ చర్చకు ప్రాతిపదికగా భారత దేశపు ప్రతిపాదనలను మాత్రమే ఆమోదించడంపట్ల రెండు దేశాలు అభ్యంతరం తెల్పినట్లు పేర్కొన బడినది.

ఎజెండాలోని అన్ని అంశాలపై అరు దేశాలు ప్రతిపాదనలు సమర్పించినవి. వాటన్నింటిలో ఇండియా ప్రతిపాదనలు సమగ్రంగా ఉన్నట్టు భావించబడినది.

నెహ్రూకు యిరోనివాళి

కైరో, అక్టోబరు 6

అలీన రాజ్యాల శిఖరాగ్ర సమావేశానికి హాజరైన మరికొందరు అగ్రనాయకులు నేడు స్వర్గీయ భారత ప్రధాని నెహ్రూకు నివాళులర్పించారు. వారిలో యుగోస్లేవియా అధ్యక్షుడు టిటో, ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో కూడా ఉన్నారు.

"ఈనాడు మనమిక్కడ సమావేశం కావడానికి మూలకారణమైన ఆశయాల సాఫల్యానికి నిర్విరామంగా పరిశ్రమించినట్టి భారతజాతి నేత, శాంతి, అలీన విధాన సిద్ధాంత కర్త అయిన స్వర్గీయ ప్రధాన మంత్రి నెహ్రూపట్ల గౌరవాదరాలను వ్యక్త పర్చుకుంటున్నాను" అని అధ్యక్షుడు టిటో బాధిత కంఠస్వరంతో అన్నారు.

ఈ సమావేశానికి కాను పంపిన సందేశంలో ప్రెసిడెంట్ జాన్సన్ కూడా శ్రీ నెహ్రూకు నివాళులు తెల్పారు. అయితే ఆ సందేశాన్ని ప్రారంభసమావేశంలో చదవలేదు, పత్రికలకు విడుదల చేయనూలేదు. ....—

పాలిటెక్నిక్‌కు కమలా నెహ్రూ పేరు

హైదరాబాదు, అక్టోబర్ 6

ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యాన ఇక్కడ నిర్వహింపబడుతున్న మహిళ పాలిటెక్నిక్‌కు కమలానెహ్రూ పేరు పెడుతున్నారు. ఇందుకుగాను అనుమతి కొరకు ఎగ్జిబిషన్ సొసైటీ వారురాష్ట్రప్రభుత్వాన్ని కోరగా నిన్న ఇక్కడ సమావేశమైన మంత్రివర్గము ఈ విషయం పరిశీలించి పాలిటెక్నిక్‌కు కమలా నెహ్రూ పేరుపెట్టడానికి ఆమోదాన్ని తెలియజేసింది.

పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఈ పాలిటెక్నిక్‌కు 1962లో ప్రారంభోత్సవం జరిపియుండిరి. ——

కేరళలో బియ్యం రేషనింగ్

ప్రవేశపెట్టక తప్పదని శ్రీ సి. సుబ్రహ్మణ్యం సూచన

శివేంద్రం, అక్టోబర్ 6

కేరళలో లాంఛన పాయంగా బియ్యం రేషనింగ్ ప్రవేశపెట్టక బదవచ్చునని కేంద్రహోం మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడసూచించారు.

కేరళలో ఆహార పరిస్థితిని పరిశీలించిన శ్రీ సుబ్రహ్మణ్యం విలేఖరులతో ముచ్చటిస్తూ కేరళలో యేదోరకంగా రేషనింగ్ పెట్టడం తప్పనిసరిఅయ్యేట్లు ఉందన్నారు. ఆయన వెంటనే విమానంలో మద్రాసు వెళ్ళిపోయారు.

ఇది కేవలం తన తక్షణాభిప్రాయం మాత్రమేనని దీనిపై పూర్తిగా ఆలోచించి తరు నిర్ణయం సాధ్యమైనంత త్వరలో తీసుకోవాల్సి ఉందనీ కూడా శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

డోవర్, అక్టోబరు 6

ఇంగ్లీషు ఛానల్ ను పక్షిఆకారంలో గల బెలూన్ పై ఎక్కి ప్రపంచ యువకుడొకరు దాటారు. ఈ యువకునిపేరు బెర్నాల్డు డానిస్. వయసు 37 సంవత్సరాలు. అతివేగంతో పోగల మోటార్ బోటుకు పెద్దదిగా తయారు చేయబడిన పక్షిఆకారపు బెలూన్ కట్టబడింది. ఈ బెలూన్ మీద ఆ యువకుడు కూర్చొని నూరు నిముషాలలో ఇంగ్లీషు ఛానల్ ను దాటాడు.

సామ్యవాద సాధనలో జాప్యం ప్రమాదకారి

కోటా, బహిరంగ సభలో శ్రీ కామరాజ్ హెచ్చరిక

కోటా, అక్టోబర్ 6

ప్రజాస్వామ్య సామ్యవాదాన్ని దేశంలో సాధించడం ఏమాత్రం అలస్యమైనా ఎంతో ప్రమాదం సంభవించగలదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నిన్న ఇక్కడ హెచ్చరించారు.

స్వాతంత్ర్యం లభించి 18 సంవత్సరాలైనప్పటికీ ఇంకా సరైన ఆహారం, నివాస వసతి, కట్టుబట్టలేనివారు ఎన్నో లక్షల మంది ఉన్నారు. ఇందుకనే స్వర్గీయ నెహ్రూ సామ్యవాద సాధనకై తపన పడ్డారు. ప్రతిపక్షాల వారు కూడా సామ్యవాద నినాదాన్ని ఉపయోగించుకుంటున్నప్పటికీ వారు ప్రజల్ని అపమార్గాన పెట్టడమేకాక ప్రజాస్వామ్య సామ్యవాద సాధనకు కాంగ్రెసుచేసే కృషిని అడ్డగిస్తున్నారు అని శ్రీ కామరాజ్ అన్నారు.

కాగా స్వాతంత్ర్య పోరాటంనాటి స్ఫూర్తితోనే సామ్యవాద సాధనకు పనిచేయాల్సిందిగా శ్రీ కామరాజ్ ప్రజలను ఉద్బోధించారు.

నిన్న శ్రీ కామరాజ్ ఉపన్యసించిన సభకు 15 వేల మంది హాజరయినారు.

సహకార రంగంలో మరో 9 చక్కెరఫ్యాక్టరీలకు లైసెన్సులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6

ప్రస్తుతము నిర్వహింపబడుతున్న 22 సహకార చక్కెర ఫ్యాక్టరీలను విస్తృతీకరించడానికి, సహకార రంగములో కొత్తగా 9 యూనిట్లకు లైసెన్సులు ఇవ్వడానికి పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన లైసెన్సింగ్ కమిటీ ఆమోదించినట్లు తెలుస్తున్నది.

లైసెన్సులు సిఫారసు చేయడానికి ప్రస్తుతం పరిశీలనలో ఉన్న జాబితాలో, కనీసం మరో 14 యూనిట్లకు లైసెన్సులు మంజూరు కావచ్చునని తెలుస్తున్నది.

ఇంత వరకు మంజూరు చేయడానికి నిర్ణయించిన లైసెన్సుల వల్ల అదనంగా మూడు లక్షల టన్నుల ఉత్పాదకశక్తి నెలకొంటుంది.

దసరా పండుగకు కొత్త సరుకులు
NN CLOTH MERCHANT
నిలకంఠం నర్సములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఫోన్: 41007

పెండ్లి కన్న ముందు

పెండ్లి తరువాత నైనా మీ కెట్టికారణము వల్లనైన స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనము ను, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9

కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము) నాంపల్లి,
పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్.

కృష్ణా, ప॥ గోదావరిలో వరదల విచారణకు నిపుణుల కమిటీ

విజయవాడ, అక్టోబరు 6

కృష్ణా మరియు పశ్చిమ గోదావరి జిల్లాలో ఇటీవల సంభవించిన వరదలపై విచారణ జరిపి, శాశ్వత పరిష్కారానికిగాను ఒక ఏకీకృత పథకాన్ని సిఫారసు చేసేందుకు ఒక నిపుణుల సంఘము నియమింపబడనున్నది. బుడమేరు, ఎర్రకాల్వ, తమ్మిలేరు వంటి ఇతర నదీ పరివాహక ప్రాంతాలవల్ల పంటలకు, ఆస్తికి, పశువులకు తీవ్ర నష్టము సంభవించిన విషయము పాఠకులకు విదితమే. ఇంతవరకు పెద్ద నదులపట్ల ఎక్కువ శ్రద్ధ చూపడము, చిన్న నదులను విస్మరించడము జరిగినదనీ, బుడమేరు వంటి చిన్ననదులు కృష్ణానదివంటి పెద్దనదులకన్న ఎక్కువ నష్టము కలిగిస్తున్నాయని శ్రీ కె ఎల్. రావు తెలిపారు.

కర్నూల్లో ధాన్యం పంపిణీ పరిస్థితి

పేదలకు ఇక్కట్లు:
మంత్రి హామీ

గోలకొండ పత్రిక విలేఖరి—

కర్నూలు, అక్టోబరు 6

కర్నూలు పట్టణంలో పేదవారికి గోధుమలు దొరకడం చాల కష్టంగా వున్నది, ఆహారధాన్యాలు స్థానిక స్టోర్సులలో చౌకగా లభ్యం కావాలంటే చక్కెర గుర్తుకల కార్డులను చూపించాలని నిర్బంధం పెట్టారు. జొన్నలు; గోధుమలు ఒకేదర కాబట్టి కొంతమంది పేదలు గోధుమలు కొనేందుకు వీలుపడడంలేదు. దానివల్ల చక్కెర కార్డులు గలవారికే గోధుమలు ఇస్తున్నారు.

ఇకపోతే పట్నంలో బియ్యం, గోధుమలు, జొన్నలు అసలే అమ్మడం లేదు. దానివలన పేదలు తమ పనులు మానుకొని రోజంతా "క్యూ"లో నిలబడితే రెండు కిలోలకంటె ఎక్కువ ఇవ్వడంలేదు దీనివలన ఒక రోజు సంపాదనను కూడా కోల్పోతున్నారు.

"కర్నూలు పట్టణానికి వారం రోజులలో ప్రభుత్వం తంపునసేఆహార ధాన్యాలను సరఫరా చేయుటకు ప్రయత్నిస్తామని, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి గత వారంలో ఇక్కడికివచ్చినప్పుడు తనను కలిసిన రాయలసీమ వర్గానికి తెల్పారు.

కర్నూలు పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్. రామలింగయ్య వ్యవసాయ మంత్రికి పట్టణంలో ఆహార ధాన్యాల పరిస్థితి తెలియ జరిచారు కూడా.

కర్నూలు పట్టణంలో ఆహార ధాన్యాలు బజారులో దొరకడంలేదు. స్థానిక వ్యాపారస్థులు జిల్లా కలెక్టరు ధాన్యాలు కొనమని కూడా ఉత్తర్వు లిచ్చినప్పటికి, ముందుకురావడంలేదు విజయవాడనుండి లారీలలో బియ్యం తెచ్చేందుకు వీరు భయపడుతున్నారని దానిపై మంత్రి హామీఇస్తూ కర్నూలు పట్టణానికి అవసరమైన ఆహార ధాన్యాలను సరఫరా చేస్తామనీ, పట్టణంలోని కొన్ని దుకాణాలను చూడదలుస్తున్నామనీ అన్నారు. కానిఅత్యవసరంగా ఆయన హైద్రాబాదు వెళ్ళిపోయారు.

.....

ఊరి వెలుపలకు కల్లంగళ్లమార్పు

సదాశివపేట, అక్టో 6

సదాశివపేట ఊరిమధ్యనగల కల్లపారా దుకాణములను గురించి స్థానిక ప్రజలు ఇబ్బందులపాలై ఊరిబైటకు మార్పించాలని మూడు సంవత్సరములుగా నిర్విరామకృషి సాగించారు. ఈ సంవత్సరము అక్టోబరు మొదటితేదీ నుండి జిల్లాకలెక్టరు, అబ్కారి అధికారుల సహకారముతో మున్సిపల్ అధ్యక్షులకృషిఫలితముగా ఈసారాదుకాణములు ఊరివెలుపలకు తరలించబడినవి.

కాంగ్రెసోధినం॥ అశ్వయుజశుక్ల॥ విదియ రా 10-30 చిత్ర ఉ 6-30 వ వ 12-26 మొ: 2-8 వరకు
ప్రతి విదియా చంద్రోదయః
(శాలివాహన శకము: 15-7-1886)
7-10-1964 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 3 2 40

7 అక్టోబర్ 1964
బుధ వారము

విజయపురి వంతెన ప్రమాదం

—×—

ఇటీవల కృష్ణానది పొంగి పొరలి వరదలు వచ్చిన కారణాన మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో సంభవించిన విపరీతమైన నష్టము విపరాలు యిప్పుడిప్పుడే స్పష్టముగా వెలడియగుచున్నవి. కృష్ణానది ఉపనది చంద్రవంక వరదలలో ముంగిలీన మాచెర్ల పట్టణంలో ప్రజల ఆస్తిపాస్తులకు, ప్రాణాలకు జరిగిన హాని వివరాలు యింకను వెలికి రావలసి యున్నవి. మొన్నటి వర్షాల వలన, వరదల వలన కోస్తా జిల్లాలలో కోతకు వచ్చిన పంట పూర్తిగా దెబ్బతిన్నదని కోట్ల రూపాయల విలువగల పంటకు నష్టము సంభవించినదని భావించబడుచున్నది. ఆంధ్ర ప్రాంతములోనే గాక తెలంగాణ ప్రాంతములోని మహబూబ్‌నగర్ జిల్లాలోగూడ భారీ వర్షాలవలన, వరదల వలన అపరిమితమైన ముప్పు వాటిల్లినది. మహబూబ్‌నగర్ జిల్లా యందలి శంకరసముద్రం, సరళాసాగర్ ప్రాజెక్టులకు వర్షాల వలన ప్రమాదం కలిగే పరిస్థితులు యేర్పడినవని పత్రికలకు వార్తలు అందినవి మొత్తముమీద మొన్నటి వర్షాలు, వరదల వలన మన రాష్ట్రానికి తీరని నష్టము సంభవించినదని చెప్పక తప్పదు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమీపాన కృష్ణానది వరదల ఉధృతానికి తట్టుకొనలేక విజయపురి వంతెనలోని కొంత భాగం కుప్ప కూలిపోయినది; యిది చాల విచారకరమైన సంగతి. నాగార్జునసాగర్ డాం నిర్మాణం కొరకు కృష్ణానదిమీద యీవంతెన 1957 లో నిర్మించబడినది. లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించబడిన యీ వంతెన యేడు సంవత్సరాలయినా గడువకముందే కుప్పకూలి పోవడము ఆశ్చర్యాన్ని కలిగించకమానదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం యెటువంటి అడ్డంకులు లేకుండా సత్వరంగా సాగిపోవడానికి యీ వంతెన యెంతో ముఖ్యమైనది ఇప్పుడు యీ వంతెన పనికి రాకుండా పోయినందు వలన నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని కొంతవరకు కుంటుపడ గలదని చెప్పక తప్పదు. నదీ జలాలు, జల విద్యుచ్ఛక్తి తదితర విషయాలకు సంబంధించిన ఇంజనీరింగులో అంతర్జాతీయ ప్రఖ్యాతి వహించిన కేంద్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ కె. యల్. రావుగారు విజయపురివంతెన ప్రమాదాన్ని స్వయముగా పరిశీలించినారు. విజయపురి వంతెన కూలిపోవడానికి గల కారణాలను సాకల్యముగా పరిశీలించి, యికముందు అవసరమైన చర్యలు తీసుకొనడానికి అనువుగా సాంకేతిక నిపుణులతో కూడిన ఒక పరిశీలక సంఘాన్ని నియమించవలెనని కేంద్ర మంత్రి శ్రీ కె. యల్. రావుగారు సూచించినారు. ఈ సూచన మిక్కిలి సమంజసముగా నున్నది.

కేంద్ర ప్రభుత్వ నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ కె.యల్. రావుగారు రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన యీసూచనను రాష్ట్రము లోని అన్ని వర్గాలు బలపరచుచున్నవి. 1957 లోనే లక్షల రూపాయల వ్యయముతో నిర్మాణమైన విజయపురి వంతెన లోని కొంత భాగము కూలిపోవడము కొన్ని అనుమానాలకు తావిచ్చుచున్నది. వంతెన నిర్మాణము జాగ్రత్తగా జరుగలేదని, మంచి సిమెంటు చీకటి బజారులోనికిపోయి, కల్తీ సిమెంటును ఉపయోగించడము వలన యిటువంటి ప్రమాదాలు సంభవించుచున్నవని కొన్ని వర్గాలలో భావించబడుచున్నది. ఈ అనుమానాలన్నిటి కారణముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కేంద్ర మంత్రి శ్రీ కె. యల్. రావు గారి సూచనను అంగీకరించి, విజయపురి వంతెన ప్రమాదానికిగల కారణాలను కూలంకషముగా పరిశీలించడానికి సాంకేతిక నిపుణులతో కూడిన ఒక సంఘాన్ని నియమించడము సముచితముగా నుండగలదు. సాంకేతిక నిపుణులతో కూడిన సంఘాన్ని నియమించడమే గాక మొన్నటి వర్షాలలో, వరదలలో స్పష్టపడిన వివిధ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వము సత్వరమే తగిన సహాయాన్ని అందించవలసియుండును; యీ సహాయ కార్యక్రమాలలో యెట్టి జాప్యము జరుగదని విశ్వసించుచున్నాము.

.....

మద్దికెర విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వ సహాయం

రాష్ట్రమంత్రివర్గ నిర్ణయం

హైద్రాబాదు, అక్టోబరు 6

ఇటీవల మద్దికెర గ్రామములో 88 మంది విద్యార్థులు దుర్మరణానికి గురి అవడానికి కారణం కలరా కిములేనని నిన్న యిక్కడ సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం అభిప్రాయపడింది. జిల్లా కలెక్టరు, వైద్యశాఖ డైరెక్టరు, ప్రివెంటివ్ డైరెక్టరు సమర్పించిన నివేదికల పరిశీలనానంతరం మంత్రివర్గం ఈ అభిప్రాయానికి వచ్చింది. విద్యార్థుల మృతికి కారణం విసూచిక మని మొదట అనుమానించడం జరిగింది. ఆహారపదార్థాలలో నూనెలో, పిండిలో, పాలపొడిలో విషపదార్థాలు కలుపడానికి వీలులేదని అవన్నీ బాగానేఉన్నట్లు పరిశీలనలవల్ల రుజువు అయినదని ప్రభుత్వప్రతినిధి ఒకరు తెలియజేశారు. మొత్తం 8 వందల మంది విద్యార్థులకు వ్యాధిసోకింది. ఏమైనప్పటికీ మృత్యువాతబడిన విద్యార్థుల కుటుంబాలకు తలా 2 వందల రూపాయలు, వ్యాధిగ్రస్తులైనవారి కుటుంబాలకు తలా 50 రూపాయలు సహాయము అందజేయాలని మంత్రివర్గము నిర్ణయించింది అంతేకాక విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనము వంట సక్రమంగా జేసే స్థాయిని పెంపొందించడానికి ఆరోగ్య, విద్యాశాఖ ఉద్యోగులు అప్పుడప్పుడు తనిఖీ చేసే దుకూ ఏర్పాట్లు జరుగుచున్నవి.

.....

నిజాం ట్రస్టు అధ్యక్షుడుగా పిన్స్ ముఖర్జీ నియామకం

హైద్రాబాద్, అక్టో 6

నిజాం ధర్మకర్తృత్వనిధికి అధ్యక్షుడుగా పిన్స్ముఖర్జీ నియమించబడినారు. ఖిజిమీవన్, ఫావన్స్, ఏ.లాల్ నవాబ్ భోట్టారిల రాజీనామాలను ఆమోదిస్తూ సుప్రీంకోర్టులో కుదిరిన రాజీ పరతుల మేరకు పేర్లను సూచించవలసినదిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి నిజాం ఒకలేఖ వ్రాశారు. ప్రభుత్వం పేర్లను ప్రతిపాదించడంలో ఆలస్యం జరిగినందున తమకున్న అధికారాన్ని పురస్కరించుకొని తన మనుమడు శ్రీ ముఖర్జీజాను ఈ పదవిలో నియమించినట్టు నిజాం తమలేఖలో తెలియజేశారు.

అలీన విధానమంటే న్యాయ ప్రాతిపదికపై శాంతి సాధన

రెండవ అలీనరాజ్యాల సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రెసిడెంట్ నాసర్ ప్రకటన

కైరో, అక్టోబర్ 6

న్యాయం ప్రాతిపదికపై శాంతిని సంఘటిత పరచడమే అలీనవిధానమని ప్రసిడెంట్ నాసర్ ఇక్కడ అలీనరాజ్యాల రెండవ సమావేశాన్ని ప్రారంభిస్తూపర్కొంచారు.

అలీన విధానాన్ని అవలంబించే రాజ్యాలు ఈ లక్ష్యాన్ని ఎంతవరకు సాధించాయని ప్రశ్నించుకుంటే ఇవి పూర్తిగా కాకున్నా కనులక్ష్య సాధనకై ఒక ప్రాతిపదికను ఏర్పరచుకున్నాయని చెప్పవచ్చని ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాసర్ అన్నారు.

కైరో విశ్వవిద్యాలయపు అసెంబ్లీ హాలులో నిన్న ప్రారంభమైన అలీన రాజ్యాల సమావేశానికి 48 దేశాల ప్రతినిధులు మరో పదిదేశాలనుండి పరిశీలకులు హాజరవుతున్నారు.

అరబిక్ భాషలో మాట్లాడుతూ ప్రసిడెంట్ నాసర్ తొలుత ఈ సమావేశానికి వచ్చిన ప్రతినిధుల ఆహ్వానించారు. ఇంతకు క్రితముజరిగిన బాండుంగ్, అదిస్,అబాబా, బెల్ గ్రేడ్ సమావేశాల వలెనే ఈ సమావేశానికి తగినంతగా అంతర్జాతీయ ప్రాముఖ్యం ఉన్నదన్నారు.

1961లో బెల్ గ్రేడ్‌లో జరిగిన తొలి అలీన రాజ్యాల శిఖరాగ్ర సమావేశాన్ని ప్రస్తావిస్తూ ప్రసిడెంట్ నాసర్ కీ॥శే॥ జవహర్ లాల్ నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పించారు. తొలినాటి సమావేశం 75 నిమిషాలసేపే జరిగింది. ఈ సమావేశములో ఎత్తెడా అంగీకరించబడింది. ఈ సమావేశానికి హాజరయ్యే వివిధరాజ్యాల అధిపతులు మరియు ప్రతినిధివర్గాలకై ప్రత్యేకంగా కైరోలోనే ద్విభాషా కారపు బల్లతయారు చేయబడింది. ఈ హాలులో అమర్చబడిన రెండంతస్తుల గ్యాలరీలో 400 మంది పత్రికా ప్రతినిధులు ఉపవిష్టులయ్యారు.

.....

బారత రైతులకు ఉదారంగా గ్రాంటు: తెన్నేటి అభ్యర్థన

హైద్రాబాదు, అక్టో 6

వరదలు మళ్ళీ సంభవించకుండా నిరోధించడానికిగాను ఎర్రకాలువ, తమ్మిలేరు మరియు బుడమేరులపై రిజర్వాయర్లను నిర్మించటానికి తక్షణచర్య గైకొనాలని స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడిక్కడి ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. కేంద్ర ఉక్కుగనుల శాఖామంత్రి శ్రీసంజీవరెడ్డితో పాటు శ్రీ గోపాలకృష్ణయ్య గుంటూరు, కృష్ణా మరియు పశ్చిమ గోదావరి జిల్లాలో వరదలవల్ల దెబ్బతిన్న ప్రాంతాలను చూశారు రాష్ట్రంలోని నష్టపడ్డ ప్రాంతాల్లో సహాయకార్యక్రమాలను సూచించడానికిగాను అన్నిపార్టీలకు చెందిన కమిటీ ఏర్పాటుచేయాలని ఆయన కోరారు.

బాధితప్రజలకు సహాయం చేయడానికిగాను రైతులకు ఉదారముగా గ్రాంటు ఇవ్వడం, రెవిన్యూరెమిషన్, అప్పుల వసూళ్లను నిలుపుదల చేయాలని శ్రీ వావిలాల సూచించారు.

విజయపురి వంతెన కొట్టుకు పోవడానికి గల కారణాన్ని తెలుసుకోవడానికి నిపుణుల కమిటీని నియమించాలని ఆయన కోరారు.

—

కైరో సమావేశానికి వెళ్ల షోంబేనిర్ణయం

ఏథెన్స్, అక్టోబర్ 6

కైరోలో జరిగే అలీన రాజ్యాల సమావేశంలో పాల్గొనడానికి శామ తప్పకుండా వెళ్ళుతామని కాంగో ప్రధాని మూసే షోంబే ప్రకటించారు.

అలీనరాజ్యాల సభాస్థాపక రాజ్యాలలో కాంగో ఒకటని తమది చట్టబద్ధమైన ప్రభుత్వమని తమను అలీన రాజ్యాల సమావేశంలో పాల్గొనకుండా ఎవరూ నిరోధించలేరని షోంబే అన్నారు.

—

మలేసియా బోట్లు జాలర్ల అపహరణ

కౌలాలంపూర్, అక్టో. 6

ఇండోనీషియా సాయుధ నౌక ఒకటి 12 మంది మలేసియా జాలరులను 25 చేపలుపట్టే నౌకలను వీనిలో గల 155 వేల మలేసియా డాలర్ల విలువగు సామగ్రిని అపహరించింది.

చేవెళ్ళ ఉన్నిపారిశ్రామిక సహకార సంఘం

హైద్రాబాదు, అక్టో 6

చేవెళ్ళఉన్నిపారిశ్రామిక సహకార సంఘం ఎనిమిదవ వార్షికోత్సవంసర్వసభ్య సమావేశము జరిగినది. చేవెళ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ ఎం. మల్లారెడ్డి ఆధ్యక్షతన జరిగినది. మధ్యాహ్నం సంఘ అధ్యక్షుడు శ్రీ కె.కిష్టయ్య అధ్యక్షతన త్రిదర్గాదుర్గయ్యచే సభ ప్రారంభించబడినది. ఈసందర్భంలో కార్యదర్శి శ్రీయస్. రాములు గతసంవత్సరపు నివేదిక మరియు నూతన సంవత్సరపు అంచనా పట్టికలనుచదివి వినిపించగా సభవారుఆమోదించారు.నూతన సంవత్సరమునకు కార్యవర్గ సభ్యుల ఎన్నికలు జరుగగా ఈక్రిందివారెన్నికైనారు అధ్యక్షుడు శ్రీకె.కిష్టయ్య, ఉపాధ్యక్షుడు శ్రీపి భీమయ్య,కార్యదర్శి శ్రీ యస్. రాములు, కోశాధికారి శ్రీ డి. భీమయ్య, సభ్యులు, శ్రీ కె చంద్రయ్య, శ్రీ అర్. కిష్టయ్య, శ్రీ బి మల్లయ్య, శ్రీఓజిని వెంకయ్య శ్రీ డి. వెంకయ్య.

షాబాద్ ఉన్నిపారిశ్రామిక సహకార సంఘం

ఇటీవల షాబాద్ ఉన్నిపారిశ్రామిక సహకార సంఘం తృతీయమహాసభ సంఘ అధ్యక్షుడు శ్రీ బక్కబాలయ్యచే ప్రారంభించబడినది. స్వర్గీయ నెహ్రూఆత్మశాంతికై సభవారందరూ 2 నిముషములు మౌనం వహించారు. పిమ్మట నూతన సంవత్సరపు కార్యవర్గ సభ్యుల ఎన్నికలు జరిగినవి:

అధ్యక్షులు శ్రీ బక్కబాలయ్య, ఉపాధ్యక్షుడు యం. చంద్రయ్య కోశాధిపతి శ్రీకూతురు వెంకయ్య, కార్యదర్శి డి. చంద్రయ్య. సభ్యులు: రంగం మల్లయ్య,చర్లమల్లయ్య,బక్క ఎల్లయ్య, అల్లి వెంకయ్య, నక్కలపల్లి చంద్రయ్య, గుంతకండ్ల ఊశయ్య, కూతురు మాసయ్య.

కొందుర్గు ఉన్నిపారిశ్రామిక సహకార సంఘం

ఇటీవల, షాద్‌నగర్ తాలూకాలోని కొందుర్గు ఉన్నిపారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ ఐదవ వార్షిక మహాసభ శ్రీ పి. వెంటయ్య అధ్యక్షతన జరిగినది. సభ ప్రారంభములో కార్యదర్శి శ్రీ జి. లింగయ్య ఉపన్యసించాడు. నూతన సంవత్సరపు కార్యవర్గ సభ్యుల ఎన్నికలు జరిగినవి అధ్యక్షుడు శ్రీ పి. వెంటయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ కె యెల్లయ్య,కోశాధిపతి శ్రీ యం.రామయ్య, కార్యదర్శి శ్రీడి బుగ్గప్ప. సభ్యులు:చిన్నబాలయ్య నర్సయ్య, భీమయ్య, అంతయ్య, తిర్మలయ్య.

జహీరాబాదు చేనేతసహకార సంఘం

జహీరాబాదు చేనేత సహకార సంఘముయొక్క పదునాలుగవ వార్షిక మహాసభ శ్రీగాజుల నారాయణఅధ్యక్షతన జరిగినది. నూతన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు.

శ్రీగాజుల నారాయణఅధ్యక్షుడు, శ్రీ గంజి గంటయ్య ఉపాధ్యక్షుడు, శ్రీ గంజి రామలింగప్ప కార్యదర్శి, శ్రీనామాలవరసి హులు కోశాధికారి సభ్యులు: శ్రీ బోడవెంకట్రాం, శ్రీ జోగుమల్లయ్య. శ్రీఅప్పం విఠోభా, శ్రీఓట రాములు, శ్రీవేశాల అడివప్ప శ్రీగాజుల బక్కప్ప, శ్రీగున్నాల శివరాం.

షాద్‌నగర్ ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం

షాద్‌నగర్ ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ ఎనిమిదవ వార్షికోత్సవం ఇటీవల జరిగిన సందర్భంలో ఈ క్రిందివారు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు: అధ్యక్షుడు ఎ. సత్యయ్య, ఉపాధ్యక్షుడు నీత్తల సత్యయ్య, కోశాధిపతి వై. బాలరాజు, కార్యదర్శి జి. లింగయ్య. సభ్యులు: ఏ. మల్లయ్య జి. రామయ్య, చౌల బాలయ్య, మొడంపల్లి వెంకయ్య, గాలయ్య, భీమయ్య, దాసరిమల్లయ్య.

షాదునగరులోని ప్రభుత్వోద్యోగుల సమావేశం

ఇటీవల షాద్‌నగరులోని ప్రభుత్వోద్యోగుల సమావేశము స్థానిక తహసీల్దారు అధ్యక్షతన జరిగినది. ప్రత్యేకాహ్వానంపై విచ్చేసిన జిల్లాప్రభుత్వోద్యోగుల వినిమయదారుల సహకార సంఘం కార్యదర్శి శ్రీ ఎ. నారాయణాచారి మాట్లాడుతూ సంఘపు సంస్థానోద్దేశములను గమనించి ప్రశంసించిరి. తన సానుభూతి సహకారముతో సుమారు 10 వేల రూ॥ వరకు పరపతి సౌకర్యములను అనతికాలములోనే అందజేయుటకు హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికలు తహశీల్దారు అధ్యక్షతన జరిగినవి. వినిమయదారులకు నిత్యావసరవస్తువులను సరసమైన ధరలకు అందజేయగలమని స్థానిక తహసీల్దారు ప్రకటించగానే అందరూ హర్షము వెలిబుచ్చారు.

పోచవరం ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం

ఇటీవల పర్కాల తాలూకాలోని పోచవరం ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ ఆరవ మహాసభ జరిగిన సందర్భంలో నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికలు జరిగినవి:

అధ్యక్షుడు పోతరాజు చిన కొమురయ్య, ఉపాధ్యక్షుడు పోతరాజు వీరయ్య, కార్యదర్శి పోతరాజు రాజయ్య. కోశాధిపతికోరెనమ్మయ్య. సభ్యులు: మజ్జిగపోలయ్య, పోతరాజు మల్లయ్య, కోరె పోలయ్య, కుందె మల్లయ్య, సవాలి వీరయ్య, అమ్మ మల్లయ్య, కోరె లేరాలు.

జోగిపేట ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం

అందోల్ తాలూకాలోని జోగిపేట ఉన్నిపారిశ్రామిక సహకార సంఘము ఎనిమిదవ వార్షిక మహాసభ గతనెల 30వ తేదీన సంఘము యొక్క ఆవరణలో సంఘాధ్యక్షుడు శ్రీ బాలయ్య పట్వారి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంలో నూతనసంవత్సరపు కార్యవర్గ సభ్యుల ఎన్నికలు జరుగగా ఈక్రింది వారెన్నికయినారు.

అధ్యక్షుడు శ్రీ ఇ. బాలయ్య పట్వారి -పోసానిపేట-, ఉపాధ్యక్షుడు శ్రీ బి. లక్ష్మణ్‌ప్రసాద్ -జోగిపేట-, కార్యదర్శి శ్రీ చిందం లక్ష్మయ్య, కోశాధిపతి శ్రీబి.మల్లయ్య సభ్యులు: కొర్వాలుబాగయ్య, ఎర్రం కల దుర్గయ్య, జి. నిరల్ పంతులు బడ్గవరునయ్య, కిష్టయ్య -పెద్దపురం-.

జోగిపేట కురుమహాస్టల్

అందోల్ తాలూకాలోని జోగిపేటలో కురుమకులబీదవిద్యార్థులసహాయార్థమై నిర్మించిన కురుమహాస్టల్ కు గతనెల 30 వ తేదీన మెదకు జిల్లాకలెక్టర్ శ్రీఖాదరుఅలీఖాన్ ప్రారంభోత్సవంచేశారు. ఈసమావేశంలో మెదకు జిల్లా యం. ఎల్. సి. శ్రీయస్.లక్ష్మారెడ్డి, సమితి అధ్యక్షుడు శ్రీ కె లింగారెడ్డి, జిల్లాకాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీసులుగంటి చంద్రయ్య, సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు సంగారెడ్డి మొదలైనవారు పాల్గొన్నారు.

తిరుపతి బ్రహ్మోత్సవాల్లో ఆయుర్వేద యూనిట్ కృషి

హైదరాబాదు, అక్టో 6

ఇటీవల తిరుపతిలోజరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయుర్వేద వైద్యయూనిట్ వారు 7868 మందికి చికిత్స చేసినట్లు హైద్రాబాదులోని ప్రభుత్వ ఆయుర్వేద చికిత్సాలయము డా॥ శ్రీ బి. డి. శర్మ తెలియజేశారు ఈ బ్రహ్మోత్సవాలకు 80 వేలమంది వచ్చారు.

ఈ చికిత్సలో డా॥ (కు మారి) ఊర్మిళారెడ్డి ఆయనకు సహాయంగా పనిచేశారు. వీరు చికిత్సచేసిన యాత్రికుల్లో 2181 మంది మహారాష్ట్రవారు 967 మంది ఆంధ్రప్రదేశ్ వారుఅని తెలుపబడుచున్నది. తిరుమలై తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ బి. నరసింగరావుకూడా ఈ యూనిట్‌తో సహకరించారు. డా॥ సత్యదేవ శర్మ కొన్నిమందులు విరాళముగా ఇచ్చారు.

.....—

వ్యాపార సంస్థలపై ఇన్‌కమ్‌టాక్స్ అధికారుల దాడి

పాట్నా, అక్టోబరు 6

ఇక్కడ ఇన్‌కమ్‌టాక్సు అధికారులు కొన్ని వ్యాపారసంస్థలపై దాడిచేసి కొన్ని పత్రాలను నగదు మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు రెండు బరన్ సేఫ్‌లు గోడకు ఉన్నాయి. అవి తెరువడానికయి చేసిన ప్రయత్నం ఫలించలేదు.

.....

ఆఫ్గన్ ప్రధానికి శ్రీ శాస్త్రి ఆహ్వానం

కైరో, అక్టో 6

ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నిన్న ఆఫ్గన్ ప్రధాని మహ్మద్ యూసుపును కలిశారు. ఇటీవలగా భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఆఫ్గన్ ప్రధాని ఈవరకే భారత పర్యటనకు అంగీకరించిఉన్నాడు శ్రీ శాస్త్రికూడా తిరిగి ఆహ్వానాన్ని తానుగా అందజేసినట్లు తెలుస్తున్నది.

వైద్య కళాశాలల్లో సీట్లకు విరాళాల ప్రాతిపదిక

తనకూ నచ్చిన పద్ధతికాదని ఉస్మానియా వైస్ ఛాన్సులర్ డా॥ డి. ఎస్. రెడ్డి ప్రకటన

హైదరాబాద్, అక్టో 6

రాష్ట్రంలో వైద్య కళాశాలల్లో విద్యార్థుల్ని చేర్చుకోడానికి వేలకొద్ది విరాళాలు స్వీకరించే పద్ధతి తనకు నచ్చిన పద్ధతికాదని ఉస్మానియా వైస్ ఛాన్సలరు డా॥ డి. ఎస్. రెడ్డి నిన్న విలేఖరుల గోష్ఠిలో చెల్లడించారు ఇటువంటి విరాళాల పద్ధతి సిద్ధాంతరీత్యా కూడా చెల్లుబడికాదనీ ఇదివల్ల కేవలం ధనికులు ఉన్నత వర్గాల వారికే సీట్లు లభింపజేయడం జాగలదనీ డా॥ డి. ఎస్. రెడ్డి అన్నారు.

విరాళాలు స్వీకరిస్తున్నప్పటికీ మెరిట్ మీద ఆధారపడి మాత్రమే సీట్లు ఇవ్వాలనీ కావలసిన పరీక్షల్లో 60 శాతం వైబడి మార్కులు సంపాదించుకున్నవారికే అవకాశాలుండాలనీ అనుబంధ కళాశాలలకు ఆదేశాలివ్వబడినట్లు డా॥ రెడ్డి చెప్పారు. ప్రభుత్వేటు విద్యా సంస్థలు విరాళాలు స్వీకరించినప్పటికీ అవి ఆ విద్యా సంస్థల స్థాపకులకు లాభసాటి సంస్థలుగా మారి విద్యాస్థాయి పతనం కావడానికి కేంద్రాలు కాకుండా జాగ్రత్త పడాలని కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లానుండి లేఖ వచ్చినట్లు కూడా డా॥ డి. ఎస్. రెడ్డి వివరించారు.

కామన్వెల్తు విద్యా సమావేశానికి భారత ప్రతినిధివర్గ సభ్యుడుగా అమెరికా, కెనడా, బ్రిటన్‌లలో పర్యటించి వచ్చిన డి. ఎస్. రెడ్డి విదేశాలకు శిక్షణ బోధకులను పంపిస్తున్న అమెరికా విద్యా సంస్థల విశేషాలు కొన్ని కూడా నిన్నటి విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు. అమెరికా నుండి హైదరాబాదుకు కొందరు ఉపాధ్యాయుల బృందం రానున్నదనీ ఒకరిద్దరు ఇప్పుడే వచ్చారనీ ఆయన చెప్పారు. ఆయన షికాగో నగరానికి వెళ్ళినప్పుడు ఉస్మానియా యూనివర్సిటీలో జాగ్రఫీ బోధనాభివృద్ధిని గురించి చర్చించారు ఉస్మానియా సంస్కృత భాషా విభాగంలో అమెరికానుండి వచ్చే విద్యార్థులు కూడా పరిశోధనలు జరుపుకొనవచ్చునని డా॥ డి. ఎస్. రెడ్డి ప్రస్తావించారు.

డా॥ డి. ఎస్ రెడ్డి ఫ్రాన్స్‌లో కూడా ఈసందర్భంగా పర్యటించారు. ఫ్రాన్స్‌నుండి శాస్త్రీయ సాంకేతిక విభాగాలకు చెందిన నిపుణులు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రావాలని 1961 లో ఆయన అందజేసిన ఆహ్వానాన్ని డా॥ రెడ్డి ఈ సందర్భంగా మళ్ళీ అందజేశారు. ఒక ఏడాది బోధనా రంగంలోను మరో ఏడాది పరిశోధనా రంగంలోనుపనిచేసేట్లుగా బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలనుండి పిహెచ్. డి విద్యార్థుల్ని పంపించాలన్న ప్రతిపాదనకు కూడా ఆదేశాలు అంగీకరించినట్లు డా॥ డి. ఎస్. రెడ్డి తెలియజేశారు. సొంత ఖర్చులు భరించగల విద్యార్థుల్ని బ్రిటన్‌కు పంపి శిక్షణ ఇప్పించే ఏర్పాట్లు కూడా ఉన్నాయని శ్రీ రెడ్డి పేర్కొన్నారు. ఇకముందు బైటి టీచర్లపై ఆధారపడకుండా ఉస్మానియా యూనివర్సిటీని స్వయం సమృద్ధంచేసే లక్ష్యంతో కృషి సాగుతున్నట్లాయన అన్నారు.

ఇటీవలగా ప్రారంభింపబడిన అమెరికా పరిశోధనాధ్యయన కేంద్రము త్వరలోనే ఉస్మానియా యూనివర్సిటీకి సమీపంలో నిర్మించిన భవనంలోకి రాగలదనీ దీనికి డైరెక్టరుగా ఒ

కాళ్లు పాసాయా?

అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ ఆయింట్‌మెంటు

రాస్తే మంచి గుణం ఇస్తుంది.

తామరకు దురదలకుకూడ అమోఘమైనది.

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

JWT AM/DO 2818

12వ తేదీన శ్రీ లాల్ బహద్దుర్, అయూబ్ సమావేశం

ఉభయ దేశాల ప్రధానసమస్యల చర్చింపవచ్చని పాక్ విదేశాంగ మంత్రి ప్రకటన

కరాచీ అక్టోబరు 6

వచ్చే సోమవారము భారతప్రధాని లాల్ బహద్దురుశాస్త్రి ప్రసిడెంట్ అయూబ్‌ఖాన్ కరాచీలో సమావేశమైనప్పుడు పరస్పరము పరిచయము అవడమేకాక ఉభయ దేశాలకు సంబంధించిన ముఖ్య విషయాల చర్చిస్తారని పాక్ విదేశాంగమంత్రి జడ్. ఎ. భుట్టో నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు

అక్టోబరు 12వ తేదీన లాల్ బహద్దురుశాస్త్రి కైరోనుండి స్వదేశానికి వెళ్ళుతూ కరాచీలో కొద్దిసేపుఆగుతారు

భారతదేశానికి సోవియట్ యూనియన్ ఆయుధ సహాయాన్ని ఇస్తుండటాన్నిగూర్చి ఇది ముఖ్యమైన పొరుగు దేశము అవలంబించే విధానము కాదన్నారు. సోవియట్ యూనియన్ పాశ్చాత్య దేశాలు భారత దేశానికి పెద్ద పెట్టున ఆయుధ సహాయాన్ని ఇవ్వడమువల్ల ఈ ప్రాంత సమస్యలు పరిష్కృతము కాక మరింత క్లిష్టమై కాగలవన్నారు భుట్టో.

వార్తలు - వ్యాఖ్యలు

కైరో మహాసభ

ప్రస్తుతము కయిరోలో జరుగుతున్న తటస్థ దేశాల మహాసభలో దాదాపు 56 దేశాలు పాల్గొంటున్నవి వీటిలో సగానికిపైగా ఆఫ్రికా దేశాలే వున్నాయి. ఈ మహాసభ యేర్పాట్లు గత మార్చిలో కొలంబోలో జరిగిన విదేశాంగ మంత్రుల సమావేశములో యేర్పాటు చేయబడినవి- తటస్థదేశాల మొదటి మహాసభ బెల్‌గ్రేడులో 1961 లో 27 దేశాల ప్రతినిధి వర్గాలతో జరిగింది, ఆ మహాసభలో మన ప్రధాని నెహ్రూ, యుగోస్లేవియా అధ్యక్షుడు టిటో, సంయుక్త అరబ్ రిపబ్లికు అధ్యక్షుడు నాసరు ప్రముఖపాత్ర వహించారు. ఆమహాసభకృషి ఫలితముగా పాక్షికఅణ్వస్త్ర పరీక్షనిషేధచట్టము సాధింపబడింది. అగ్రరాజ్యాలు తటస్థదేశాల అభిప్రాయాలను గౌరవిస్తున్నాయంటే అది బెల్‌గ్రేడు సభయొక్క ఫలితమనే చెప్పాలి. ఆసభ జరిగినప్పటినుండి నేటివరకు అనేక ఆఫ్రికనుదేశాలు స్వతంత్రమైనవి ఇవి తటస్థ విధానాన్ని అనుసరించటానికి నిశ్చయించుకున్నవి- ప్రస్తుతమహాసభలో చర్చించబడే విషయాలలో అనేకము యీ దేశాల పోత్సాహము వల్లనే, ఎత్తుడాలు రద్దుచేయటము, జాతి, చేర్చ విషయము. రక్షణ ఒప్పందాలు, సైనిక శిబిరాలు, అణ్వస్త్రాలతయారీ పరీక్షలు మొదలగు విషయాలన్నీ ఈ సభలో చర్చకు రావచ్చును. దేశాల మధ్య తగాదాలను శాంతియుతంగా పరిష్కరించటము, ఐక్యరాజ్యసమితిని బలపరచటము, ప్రపంచశాంతికి మార్గాలను అన్వేషించటము. ధనిక దేశాలనుండి, పేదదేశాలకు ఆర్థిక సాయము మొదలైన విషయాలు కూడా చర్చింపబడుతాయి. ఇండోనేషియా, మలేషియాలమధ్య వివాదాన్ని పరిష్కరించటానికి ఒక మధ్యవర్తి సంఘాన్ని యీ సభవారు యేర్పాటు చేయవచ్చును. హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని అణ్వస్త్ర రహితమండలము చేసే విషయాన్ని గూడా యీ సభ చర్చించవచ్చును. ఈ మహాసభ చేసే నిర్ణయాలను ప్రపంచమంతా ఆసక్తితో గమనిస్తుండటములో యెట్టి సందేహము లేదు.

ఈ మహాసభకు మన ప్రతినిధి వర్గానికి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నాయకుడుగా వుండటము చాలా సంతోషకరమైన విషయము. ప్రధాని యైన తర్వాత విదేశాలకు ఆయన చేస్తున్న యీ మొదటి పర్యటనమనకు అత్యంత మిత్రులైన టిటో, నాసర్లతో సంభాషణలకు వీలు కలిగిస్తున్నది. మహాసభను డి తిరిగి వస్తూ కరాచీలో ప్రెసిడెంటు అయూబ్ ఖాన్‌ను కలుసుకోవటము వల్ల పాక్-భారత సంబంధాలు తిరిగి బాగుపడలేదన్న ఆశ కలుగుతున్నది. ఈ మహాసభలో చైనా తెరవెనుక భాగోతము చాలా చేస్తున్నది, కొత్తగా స్వతంత్రమైన ఆఫ్రికాదేశాలను తన వలలో వేసుకోవటానికి విశ్వప్రయత్నము చేస్తున్నది. ఈ ప్రయత్నము నెగ్గుతుందేమోననే అనుమానము కూడా కొందరు పరిశీలకులకు కలిగింది, అటువంటి సందర్భంలో చైనా ఆటంబాంబును త్వరలో ప్రేల్చవచ్చు నన్నవతంతి ఆఫ్రికారాజ్యాలను ఆపమత్తులను చేసింది. చైనా ఆట కట్టిందనే చెప్పవచ్చును.

దక్షిణ ఆఫ్రికా

మనదేశంలో ఇప్పుడు పర్యటిస్తున్న యిరువురు దక్షిణ ఆఫ్రికా నాయకులు తమ దేశంలో తెల్లజాతివారు చేస్తున్న అత్యాచారాలను ప్రపంచదృష్టికితెచ్చి అధికసంఖ్యాకులయిన ఆఫ్రికాప్రజలకు న్యాయము కలిగేందుకు కృషి చేస్తున్నారు. వీరు యూసఫుదాదూ మరియు జె.డి. మార్క్సు ఈ సందర్భములో దక్షిణఆఫ్రికాలోని నిజపరిస్థితి తెలుసుకోవటం మనకర్తవ్యము దక్షిణ ఆఫ్రికాలో తెల్లవారు అల్పసంఖ్యాకులు. నీగ్రోలు అధికసంఖ్యలో వున్నారు. వీరుగాక భారత పాకిస్తానుల నుండి వలసపోయి అచ్చట స్థిరపడిన ప్రజలుకూడా వున్నారు. అధికసంఖ్యాకులయిన నీగ్రోలకు ఓటింగు హక్కులేదు. వారి తరపున కొద్దిమంది తెల్లజాతివారు పార్లమెంటులో వున్నవారి కేవిధమైన న్యాయంజరగటంలేదు. అధికారంలో వున్న తెల్లజాతివారికి వర్ణవివక్షతతో నమ్మకము యెక్కువ, తెలవారు, నల్లవారు కలిసి వుండటము వారికి యిష్టంలేదు. అందువల్ల నల్లజాతి ప్రజలకు వేరే బస్తీలను ఏర్పాటు చేశారు. నీగ్రోలందరూ తమతో గుర్తు పత్రాలు -పాసులు-ను వుంచుకోవాలి. అదిలేకపోతే జైలుకు పంపబడుతారు. నీగ్రోలు యేర్పాటుచేసుకున్న పార్టీలన్నిటినీ నిషేధించారు. కమ్యూనిజం నిర్మూలనా చట్టం ప్రకారం ప్రభుత్వానికి యిష్టంలేని వ్యక్తులను కమ్యూనిస్టులనే పేరుతో నిర్బంధించవచ్చును. 90 దినాల నిర్బంధ చట్టం కింద యే వ్యక్తినయినా విచారణ లేకుండా 90 దినాలు జైలులో వుంచవచ్చును. తెల్లవారి వాహనాలను, హోటళ్ళను, సినిమాలను, పార్కులను వేటిని గూడా నీగ్రోలు వుపయోగించటానికి వీలులేదు. ఈ రాక్షస నిర్బంధాలను నీగ్రోలు యెక్కువ కాలము ఓర్చుకోలేరని తెల్లజాతి ప్రభుత్వానికి తెలుసు. అందువల్ల వారికి తగిన విద్యాసౌకర్యాలు నిరాకరింపబడ్డాయి. వీరికివున్న కొద్దిమందిసాయకులపైనా అనేకనిర్బంధాలు ఏర్పాటు చేయబడ్డాయి. నెల్సనుమండేలావంటి నాయకులకు కుటిసాకులతో జీవితపు శిక్షలు విధించబడింది.

ప్రపంచదేశాలన్నీ పోర్చుగల్లు, స్పెయిను మినహాయించి) దక్షిణ ఆఫ్రికా జాతివర్ణవివక్షతను ఖండించాయి. ఐక్యరాజ్యసమితిచేసిన ఎన్నో తీర్మానాలను దక్షిణ ఆఫ్రికా తెల్లనాయకులు ఖాతరుచేయలేదు. దక్షిణ ఆఫ్రికాతో వాణిజ్యము చేసుకోదని అనేకదేశాలు నిశ్చయించుకున్నాయి. కాని బ్రిటను ఫ్రాన్సు వంటిదేశాలు దానితో యింకా వ్యాపారసంబంధాలు తెగతెంపులుచేసుకోలేదు. ఆ దేశానికి అవిఆయుధాలను సరఫరా చేస్తున్నాయి దక్షిణ ఆఫ్రికాలో అగ్నిపర్వతము ఈరోజుకాకపోతే రేపైనా బ్రద్దలౌతుందని ఈ దేశాలు గ్రహించాలి. 18వ శతాబ్దములో ఫ్రాన్సులోను, 20 వ శతాబ్దములో రష్యాలోను నిరంకుశ ప్రభుత్వాలు ఎలాపతనమైనవో అవి ఎంతటి రక్తపాతానికి దారితీసినదో దక్షిణ ఆఫ్రికా తెల్లప్రభుత్వము మరచిపోయిందా?

పిల్లల్లో క్రమశిక్షణా రాహిత్యం

తల్లిదండ్రుల అశ్రద్ధయే కారణమని మంత్రి శ్రీ లక్ష్మీ నర్సయ్య విమర్శ

(మా ప్రత్యేక విలేఖరి)

హైదరాబాదు, అక్టోబరు 6

మనదేశంలోని పాఠశాలలలో పనిచేస్తున్న క్రమశిక్షణారాహిత్యానికి తల్లిదండ్రులే కారణమనీ యింటివద్ద తగు శిక్షణ నివ్వకపోవుటచే, పాఠశాలపై ఆ ప్రభావము పడుతున్నదనీ గత శుక్రవారం బషీర్‌బాగు ప్రభుత్వ కళాశాలలో పంచాయితీరాజ్ మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య బాల్కంజీ బారీలకు బహుమతి యవార్డు కోత్సవము పండర్భములో అభిప్రాయం వెలిబుచ్చారు. పాఠశాలల ధ్యేయం విద్యాబోధన కాబట్టి, క్రమశిక్షణ యిత్యాది తల్లిదండ్రుల బాధ్యతయే అని మంత్రి ఉద్ఘాటించారు.

మహాత్మాగాంధి, పండిత నెహ్రూ బాలుర సంక్షేమమునకు సంబంధించిన ఉద్యమానికి చేసిన విశిష్టసేవను ప్రశంసించారు. మనదేశ భవిష్యత్తుకు పునాదియైన బాలబాలికల ఆరోగ్యం, ఆహారం విషయంలో ప్రభుత్వాలు, ప్రజ అత్యంత శ్రద్ధవహించాలని హెచ్చరించారు. సంస్థ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కమలా ధంబారి అధ్యక్షత వహించారు. శ్రీ కపాడియా బాలుర విశాదముపై ప్రసంగించారు. విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. గుప్త, బాలబాలికల గ్రంథములు, చేతిపనుల సామగ్రికి సంబంధించిన ప్రదర్శనను ప్రారంభించారు. ఈ ప్రదర్శనము స్థానిక గ్రంథాలయ సంస్థచే ఏర్పాటుచేయబడినది. కార్యదర్శి శ్రీ కె. రామారావు ప్రదర్శనలోని వివిధ భాగాలను అతిథులకు పరిచయం చేశారు. స్టేట్ బైబ్రరి ఫిల్ము ప్రదర్శనమును యేర్పాటుచేసినది. బాల్కంజీ బారీ కార్యదర్శి శ్రీ కె. వి. శర్మ సభికులకు కృతజ్ఞతాభివందనము అర్పించారు.

పెంబర్తి విశ్వకర్మ పారిశ్రామిక సహకారసంఘం

పెంబర్తి, అక్టోబరు 6

జనగామతాలూకా పెంబర్తి విశ్వకర్మ ఇత్తడి, రాగి, వెండి పారిశ్రామిక సహకారసంఘం కార్మిక 9 వ వార్షికసమావేశం సంఘాధ్యక్షులు బి అయిలా రామచంద్రయ్య అధ్యక్షతన ఇటీవల జరిగింది. ఈ మాసన కార్యవర్గ ఎన్నికలు జరిగినవి;

అయిలా వీరాచారి అధ్యక్షులు దురిమిట్ల భూషణంఉపాధ్యక్షులుపోతెం పల్లి యాదగిరి కార్యదర్శి అయిలా ఆచారి కోశాధిపతి ఎ. శంకరయ్య, శ్రీ కె. నరహరి, ఎ. దక్షిణమూర్తి సభ్యులు.



హైదరాబాద్-ఎ

గురువారం అక్టోబరు 8

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ. 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం (భక్తి పాటలు). 7-30 ఎం. సీతారామానుజాచారి, 7-45 సంగీత శిక్ష, 8-00 ఆం-వా, 8-15 విజయవాడవలె, 8-30 విజయవాడ వలె, 9-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు, 1-30 చిత్రసీమ బాలనాగమ్మ: భాగ్యదేవత, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 ఓంకార్ నాథ్ ఠాకూరు, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 హైదరాబాద్ బి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ బి వలె, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-45 స్వర్ మండల్: నిలయవిద్యాంసుడు, 8-55 ప్రస్తుతాంశము, 9.00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్లములో, 10-00 ప్రభాత్ ఆకాశవాణి, 10-30 ఆం-వా 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి జనగణమన.

హైదరాబాద్-బి

(9.42 మీ (8855 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ [6120 కిలోసై]

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి,

42.02 మీ (7140 కిలోసై)

[హైదరాబాద్ మాత్రమే]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 ఎమ్. సీతారామానుజాచారి, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-10 షేక్ హుస్సేన్: క్లారినెట్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఆహారకొరతను ఎదుర్కొనుట బంజరు భూముల సాగు ప్రసంగం బి. వి. రమణరావు, 7-40 విశాదు సంగీతం, 7-45 హైదరాబాదు ఎ వలె, 8-30 ఎం. సీతారామానుజాచారి, 8-50 హైదరాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లంలో, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-00 షేక్ హుస్సేన్: క్లారినెట్, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాదు-సి

[246.9 మీ (1220 కిలో

వివిధ భారతి (రిలే)

విజయవాడ

(357.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని: 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం, కదంబకార్యక్రమము, 7-30 ఎస్.సి విజగన్నాథాచార్యులు, 8-00 ఆం-వా, 8-15 పాంజలి, 8-30 పి. మునిరామయ్య: నాదస్వరం, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం [హైదరాబాద్ నుండి రిలే], 1-00 ఎస్.సి వి. జగన్నాథాచార్యులు 1-30 వాద్య సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఫిల్మ్‌సంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి, [మద్రాస్ నుండి రిలే] 8-30 రేడియో న్యూస్‌రీల్ (ఢిల్లీనుండిరిలే) 8-40 లలిత సంగీతం, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లంలో. 9-25 విశాదుసంగీతం. 9-30 ఆంగ్లంలో, 10-00 సంగీత రూపకములనుండి పాటలు, 10-15 ఎస్.సి హెచ్. కృష్ణమాచార్యుల కృతులు: శ్రీరంగం గోపాలకృష్ణ. 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

వరదబాధితులకు రాష్ట్ర మంత్రివర్గం ప్రగాఢ సానుభూతి

ఖచ్చితమైన అంచనాలకు కలక్టరుకు ఆదేశం

హైదరాబాదు, అక్టోబరు 6

నిన్న ఇక్కడ సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం వరదబాధితులకు టుంబాలకు తమ హృదయపూర్వక సానుభూతిని తెలియజేసింది. వరదలవల్ల జరిగిన ఆస్తి నష్టాన్ని, ప్రాణనష్టాన్ని, పశునష్టాన్ని గురించి ఖచ్చితమైన వివరాలను పరిశీలింపవలసినదిగా ఆయా జిల్లాకలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వబడుతున్నవని మంత్రివర్గ సమావేశానంతరము ప్రభుత్వ ప్రతినిధి ఒకరు విలేఖరులకు తెలియజేశారు. ఈ నెల 19 న జరుగనున్న వివిధ జిల్లాకలెక్టర్ల సమావేశానికి పూర్వమే ఈ వివరాలు అందగలవని ఆయన తెలియజేశారు.

ప్రభుత్వ భవనాలకు సంభవించిన వ్యవసాయ పనులకు సంభవించిన నష్టాన్ని గురించి తక్షణం నివేదికలను సమర్పించవలసినదిగా చీఫ్ ఇంజనీర్లకు ఆదేశాలుఇవ్వడం జరిగింది. ఈలోగా వరదబాధితులకు ఇవ్వవలసిన సహాయం పదిరూపాయలనుండి ఆయా సందర్భాలనుబట్టి 2 వందల రూపాయలకుపెంచే అధికారాలను కలక్టర్లకు ఇచ్చారు

అంటువ్యాధుల నిరోధానికి, తగు మందులు వైద్యసిబ్బంది ఏర్పాటుకు ప్రత్యేకచర్యలు గైకొనబడుతున్నవి.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)

వివిధ భారతి [రిలే]

కడప

265.5మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు,

నేటి రాత్రి

మినర్వా పిక్చర్స్:

సారంగ ధర

(కొత్త ప్రింటు) (తెలుగు)

శా: ఎన్. టి. రామారావు, భానుమతి, ఎస్. వి. రంగారావు, రేలంగి.

సంగీతం: ఘంటసాల.

రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 1-45, 6-45, 9-30

—టి. వి. రిలీజ్.

2వ వారం

యం. కె. యన్. ప్రొడక్షన్స్ వారి

కలియుగ భీముడు

(తెలుగు)

జగత్-సైదాబాద్, హై

ఆటలు: 6-00, 9-30

9-10-64 నుండి:

అలంకార్ — సికింద్రాబాద్

2వ వారం!

లక్ష్మి వరంగల్ రామా కొత్తగూడెం

పూర్ణా విడుదల.

20వ సంయుక్త వారం!

విజల్ ప్రొడక్షన్స్ అండ్ కో వారి:

అగ్గిపిడుగు

నిర్మాత, దర్శకుడు: బి. విజయాచార్య.

శా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, నాగయ్య, ముక్కామల, రాజశ్రీ.

రీగల్-హైదరాబాద్

రాహత్ మహల్

ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30

5 వ వారం!

ప్రభాత్-నిజామాబాద్

హన్‌మాన్-రాయ్‌చూర్

—పూర్ణా రిలీజ్.

6వ సంయుక్త వారం!

ప్రతియువ హృదయాన్ని గిలిగింతలుపెట్టే అనుపమాన ప్రణయ చిత్రీకరణ.

ఆర్.ఆర్.పిక్చర్స్

పెళ్ళికాని తల్లి

నటీనటులు

యన్.టి.రామారావు, కృష్ణకుమారి

రాజనాల, గుమ్మడి, రమణారెడ్డి, రాజశ్రీ

కళ్ళు బయటపడేయన్ మూరు

ప్రభాత్

హైదరాబాద్

అంజలి

సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

రమేష్-నిజామాబాద్

రాజరాజేశ్వరి-వరంగల్

10వ సంయుక్త వారం

శ్రావ్యమైన సంగీతం కడుపుబ్బనవ్వించే వినోదంతో నిండిన చిత్రం.

మూవర్ పిక్చర్స్ సమర్పించు!

షబ్నమ్

శా: మహమూద్, హెలెన్, యల్. విజయలక్ష్మి, జీవన్, ముక్రి, షేక్ ముక్తార్.

నిర్మాత, దర్శకుడు: ఆస్పి.

సంగీతం: ఉషాఖన్న.

అశోక్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

9వ వారం

ఎస్. డి. వారంగ్స్:

షహనాయి

(ఈస్ట్‌మన్ కలర్)

శా॥ విశ్వజిత్, రాజశ్రీ, జానీవాకర్, ప్రవీణ్ చౌదరి, రెహమాన్, నిరూపరాయ్, జాన్ ఉస్మాని.

నిర్మాణం, మరియు దర్శకత్వం: ఎస్. డి. నారంగ్

సంగీతం: రవి.

రాయల్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

గుల్జార్-బారంగాబాద్

న్యూమదన్-గుల్బర్గా

మార్కండేయ-వరంగల్

ధనలక్ష్మి పిక్చర్ రిలీజ్.

అతి తేలిక ఖాతా కావలిందర్లా మాత్రమే

రు. 5/-

నేషనల్ అండ్ గ్రిండ్లేస్‌లో సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ ప్రారంభించడానికి

బ్యాంక్ ఛార్జీలు లేవు - పైగా సాలీనా నూటికి రు. 3/-లు వడ్డీకూడా మీకు లభిస్తుంది.

మీకు మీకు సమీపంలోవున్న బ్రాంచికి వెళ్లండి:

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్

(యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది., సెంబర్ల బాధ్యత పరిమితం) NGB/3/TEL

హైదరాబాద్‌లో బ్రాంచి: అబిడ్ రోడ్

ఉషా కుట్టుమిషనులు

కొనుటకు నిశ్చయించుకోండి.

తయారు చేయువారు:-

ది జై ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్;

కలకత్తా & సికింద్రాబాద్.

ఇండియాకు సోల్ అమ్మకపు ఏజంట్లు:-

మెసర్స్: ఉషా సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తా

డివిజనల్ ఆఫీసు, సికింద్రాబాద్, ఫోన్: 74879

తెలంగాణకు సోల్ ఏజంట్లు:

నథూలాల్ జీ

గన్ ఫౌండ్రి హైదరాబాద్ ఫోన్: 35118 ★ మహాత్మాగాంధీరోడ్, పోలీస్ స్టేషన్ వద్ద సికింద్రాబాద్. ★ రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 72415. ★ నిజాం పాలస్ రోడ్, రిజిస్ట్రార్స్ ఆఫీసు ఎదుట హైదరాబాద్.

చిక్కడపల్లి: గుల్షన్ హోటల్ వద్ద, హైదరాబాద్.

మొకరంజాహిరోడ్ - వరంగల్. పెట్రోల్ పంపువద్ద మెదక్. గాంధీ చౌక్, ఖమ్మం.

తెలంగాణ మంతటికీ డీలర్లు: (A. A)

బి.డి.ఓ.ల వల్ల గ్రామ సేవికలకు ఇక్కట్లు

—శ్రీమతి సదాలక్ష్మి ప్రస్తావన

(గోలకొండ పత్రిక విలేఖరి)

కర్నూలు, అక్టోబరు 6

"ముఖ్యసేవికలు గ్రామాలకు వెళ్ళేటప్పుడు కొంతమంది బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్లద్వారా కొన్నికష్టాలు కొన్ని ఇబ్బందులు జరుగుతున్నట్లు నాకు ఫిర్యాదులు వచ్చినమాట నిజమేనని" రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రిణి శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మి గత వారములో కర్నూలుజిల్లా ముఖ్యసేవికల, గ్రామసేవికల మహాసభలో తెలిపారు.

ప్రారంభములో జిల్లా స్త్రీ జనాభ్యుదయ శాఖాధికారిణి కుమారి ఎస్. కుసుమాబాయి స్వాగతము తెలిపారు.

ముఖ్యసేవికలు, గ్రామసేవికలు గ్రామాలకు వెళ్ళినప్పుడు కష్టాలుపడుతున్నమాట వాస్తవమే. కాని వారు చాల ధైర్యముగా నీతి, నిజాయతీతో మీ విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చాలి. ఈ ఉద్యోగాలు హాయిగా సుఖముగా నిర్భయంగాఉండేవికావుఅని మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి అన్నారు.

పురుషులు, స్త్రీలను చులకనచేస్తే, పురుషులకేగాక దేశానికే ముప్పు కల్గుతుందని ఆమె హెచ్చరించారు.

స్త్రీలు తమ కోర్కెలను తమ ఆదాయాన్నిబట్టి సరిపుచ్చుకోవాలన్నారు. కారణమేమంటే స్త్రీలు తమభర్తలను అతిరథాలు కావాలని శృంగారానికి పనికివచ్చే ఖరీదైన వస్తువులు కావాలని మారాం పెట్టినప్పుడు పురికొల్పినప్పుడు పురుషుడు అవినీతికి పాలుపడాల్సి వస్తున్నది. కాబట్టి స్త్రీలు తమ కుటుంబాలను పొదుపుగా నిర్వహించుకుంటే బాగుంటుంది. స్త్రీజనాభ్యుదయ శాఖలో కొన్నిముఖ్యమైన మార్పులు చేస్తాను" అని కూడా మంత్రిణి అన్నారు.

కర్నూలు జిల్లాలో స్త్రీ జనాభ్యుదయ కార్యక్రమాలు సంతృప్తికరముగా లేవు. కాన ప్రతి పంచాయతీ సమితిలో ఉన్న ముఖ్య సేవికలు గ్రామాలలో నివసించే స్త్రీలకు తోడ్పడాలి అని జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి ఈ మహాసభకు అధ్యక్షత వహిస్తూ ఉద్ఘాటించాడు.

జిల్లాలో 11 మహిళా సంస్థలూ, (బైర్లూటిలో చెంచు జాతి వారికి సిద్ధాపురములో విముక్తజాతికి)ఉన్నవి సిద్ధాపురము, బైర్లూటి, పోలకల్లు కేంద్రాలలో పిల్లలకు ఉచిత మధ్యాహ్న భోజనవసతి కర్నూలు, నందికొట్కూరులో బాలవిహార కేంద్రాలు ఉన్నవి. పెద్దపాడులో రూ. 170,000ఖర్చుతో బాలల సంక్షేమ కేంద్ర భవనము నిర్మింపబడినది. ఆళ్ళగడ్డలో ప్రభుత్వ

మద్రాసులో జర్మన్ దంత వైద్యుడు

మద్రాసు, అక్టో 6

భారత దంతవైద్య సంఘం ఆహ్వానాన్ని పురస్కరించుకొని పశ్చిమ జర్మనీ, బాన్ విశ్వవిద్యాలయ దంత వైద్య ప్రొఫెసరు డా॥ హెచ్. డబ్లియు. హెర్‌మెన్ మద్రాసుకు వచ్చారు. గత గురువారంనాడు ఆయన, మద్రాసు రాష్ట్ర దంతవైద్య సంఘ సమావేశంలో ప్రసంగించారు.

(యు. పి. ఎస్.)

గంటుతో అరుంధతి శరణాలయము కర్నూలులో స్టేటు హోము కలవు. మరియు కర్నూలులో వృత్తి విద్యా శిక్షణ కేంద్రము 1960లో స్థాపించబడినది. దాదాపు 89 కుటుంబాలకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉచితముగా రూ. 8700 లు మంజూరు చేశారు.

రిటైర్డు కలెక్టరు శ్రీ కె.ఎస్. ప్రకాశరావు మహాసభను ప్రారంభిస్తూ స్త్రీ జనాభ్యుదయ శాఖలో పనిచేసే స్త్రీలు గ్రామాలలో ఇంటింటికి వెళ్ళి తమ తోటి స్త్రీలను చైతన్యవంతులుగా తయారు చేయాలన్నారు. మద్దికెర సంఘటనలో "కేస్" సంస్థ ఇచ్చే పిండిలో లోపములేదని ప్రపంచములో ఏడువేల మిలియన్ల బాలురు తింటున్నారని, ఎక్కడ ఇలాంటి సంఘటన జరుగలేదన్నారు.

జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ కె. వెంకటరెడ్డి జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి లైజాన్ అధికారిణి కుమారి ఎస్. రాజామణికూడా మాట్లాడారు. యీ మహాసభ మూడురోజులు జిల్లాపరిషత్తు హాలులో జరిగింది.

వాడ వాడలా గాంధీ జయంత్యుత్సవాలు

హైదరాబాదు, అక్టో 6

నాంపల్లిలో శ్రీ వేమన ఆంధ్ర భాషా నిలయ మందిరమున గాంధీ జయంతి ఉత్సవము జరుపబడినది. సభకు శ్రీ కస్తూరి శివప్రసాదరావు (సుప్రీం కోర్టు అడ్వకేటు) అధ్యక్షత వహించారు.

శ్రీమాన్ వింజమూరి రంగాచారి గాంధీజీవిత పద్యపఠనము గావించారు. శ్రీ నౌడూరు బాలసుందరం (గాంధీ తత్వప్రచారకులు) గాంధీ జీవితమును గురించి, వారిత్యాగమును గురించి ప్రసంగించారు. గాంధీజీ సూచనలు యావద్భారత దేశము అనుసరించిన హిందూదేశము ఇతర దేశములకు మార్గదర్శిగ తలమానికముగ ప్రకాశించునని తెలిపారు. శ్రీమాన్ గోమఠం రామానుజాచార్యులు జాతీయ గీతములు పాడిరి. బాలబాలికలు చిన్న నాటిక ప్రదర్శించారు.

ఆంధ్ర బాలానందసంఘంవారు జరిపించిన గాంధీ జయంతి ఉత్సవంలో, నారాయణగూడా, నాంపల్లి హిల్ ఫోర్టు, ఇసామియా బజారు, నల్లగుంట శాఖల బాలలు పాల్గొన్నారు. అధ్యక్షత వహించిన శ్రీమతి ఏ.లక్ష్మీరమణ "ముఖ్యముగా పిల్లలు గాంధీజీ చెప్పిన విశ్వప్రేమ, విశ్వశాంతి సత్య అహింసా సూత్రాలను అవలంబించాలి. బాలల సంక్షేమంలోనే భావిభారత ప్రగతి ఆధారపడి వుంటుంది" అన్నారు. చిరంజీవులు అరుణ, పి.వి.లక్ష్మి, నళిని, డి.లక్ష్మి, రుక్మిణి, కామేశ్వరి, శైలజ, రామగోపాల్ పాటలుపాడి గాంధీజీని గురించి ఉపన్యసించారు.

హైదరాబాదులోని అలియాబాదు బస్తీ నీలకంఠ కళానికేతనం 8వ వార్షికోత్సవం, పూజ్యబాపూజీ జయంత్యుత్సవం శ్రీ ప్రసన్న గజానన బాలికోన్నత పాఠశాల ఆవరణలో జరిగాయి. కళానికేతనము అధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి స్వాగతం చెప్పారు. ఎనిమిది సంవత్సరాలు ప్రాయంనిండిన నీలకంఠ కళానికేతనం జాతిపిత మహాత్మాగాంధి పుణ్యదినోత్సవంనాడు ఎనిమిదవ వార్షికోత్సవం జరుపుకొన్నది. బహిరంగసభకు అధ్యక్షత వహించిన శ్రీమతి ఆరుట్ల కమలాదేవి మట్లాడుతూ అలియాబాదు యువకులు కళాసేవ, సంఘసేవ చేస్తున్నందుకు తమహర్షాన్ని వెలిబుచ్చారు. దేశంలో నేడేర్పడిన పరిస్థితులను ప్రస్తావిస్తూ ప్రత్యేకంగా ఆహార కొరతను అధిగమించడానికి అన్ని తరగతుల ప్రజలలో భావసమైక్యతకు పునాదులు వేసి అనైక్యమత్యాన్ని జాతి జీవితం నుండి తొలగించి నూతన చైతన్యాన్ని, భావవిప్లవాన్ని తీసుకరావాలని కోరారు. శ్రీ పి. విరంగారావు తదితరులు, భారత జాతిపిత స్వప్నసిద్ధికి యువకులు శక్తి వంచనలేని కృషి చేయాలని అప్పుడుగాని గాంధీకలలుగన్న నిజమైన ప్రజాస్వామ్యం ఏర్పడదని అన్నారు.

ఆ తరువాత నిర్వహింపబడిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కళానికేతనం యువకులు "ఆడది" అను నాటకం బాలికలు కథక్ జానపద నృత్యాలు, గీతావళి సమర్పించారు.

వార్షికోత్సవ సందర్భంగా ఉదయము జరిగిన సాహిత్య గోష్ఠి డా॥ శ్రీ రాంశర్మ అధ్యక్షత వహించగా, శ్రీ కిషన్ ప్రసాద్ తివారి ప్రారంభోపన్యాసమిచ్చారు. శ్రీ కె. లక్ష్మణరావు, శ్రీ ఆర్. అంజయ్య ఉపన్యసించారు. కళానికేతనం కార్యదర్శి శ్రీ ఎ పుల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

వరంగల్లులో శ్వేత ప్రచారసంస్థ ఆధ్వర్యమున గాంధీజయంత్యుత్సవ సందర్భమున ఎవి ఎం. హైస్కూలు అవరణలో జాతీయ సమైక్యతదినము ఆచరింపబడినది. ఈ సమావేశానికి శ్రీ వై. కె. శాస్త్రి ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు.

శ్రీ యం. వెంకటేశ్వర్లు -ఫీల్డు పబ్లిసిటీ ఆఫీసరు- జాతీయ సమైక్యతావశ్యకతనుగూర్చి ప్రసంగిస్తూ మన దేశవాసగరికత సవాలు నెదుర్కొంటున్నదనీ, విభిన్న కుల, మత, రాజకీయ వర్గసామరస్యము సహనశీలాన్ని త్యాగాన్ని ప్రకటించి మన నాగరకతను పటిష్ఠము చేయటం ప్రతి భారతీయ పౌరుని విధియని ఉద్ఘాటించారు. దేశంలోని ఆర్థిక అసమానతను తొలగించి సంపదను సమిష్టిగా పంపిణీచేయటానికి పంచవర్ష ప్రణాళికలద్వారా ప్రభుత్వము సాగిస్తున్నకృషినిగూర్చి కూడా తెలిపారు.

పిమ్మట గాంధీ జీవితవిశేషాలను తెలిపే ఫిల్ములను ఛేత్ర ప్రచారశాఖ వారు సమర్పించారు.

....—

మహాలయ అమావాస్య

ఉజ్జయిన్, అక్టో 6

మహాలయ అమావాస్య రోజున ఇక్కడి క్షిప్రానదిలో లక్షలాది మంది స్నానంచేసి పూజాదికములు జరిపారు.

తాటికొండ దంపుడు బియ్యం సహకారసంఘ వ్యవహారాలు

కొందరి అభూతకల్పనల ఖండన

తాటికొండ, అక్టోబరు 6

వరంగల్ జిల్లా తాటికొండదంపుడు బియ్యం పారిశ్రామిక సహకార సంఘాన్ని గూర్చి శ్రీ పి గిరి సంజీవరెడ్డి గారిలా తెలుపుతున్నారు:

ఈ సహకార సంఘానికి ప్రభుత్వం నుండి రు 10వేల అప్పుతీసుకొని రాగా అది దుర్వినియోగమైనదని ఇప్పుడు ఈ సంఘానికి కేవలం బోర్డుతప్ప ఎట్టి ఆస్తి లేదని దీని మాజీ అధ్యక్షులు-శ్రీ గోరంటల పరమేశ్వరయ్య, శ్రీ ఘనపురం యాదగిరిగారు ఇటీవల ఒక ప్రకటన చేసినారు. ఈ వార్త ఈ గ్రామవాసులు మరియు సంఘ వ్యవహారాలు తెలిసినవారందరికి చాలాఆశ్చర్యాన్ని కలిగించినది. ఈ ధన దుర్వినియోగ వ్యవహారం శ్రీ పరమేశ్వరయ్యగారి అధ్యక్షతా కాలంలోనే జరిగింది. వారు తమ పదవికి రాజీనామా ఇచ్చినంతమాత్రాన వారికాలంలో జరిగిన మంచి చెడులకు బాధ్యత ఇంకొకరికి సంక్రమించలేదు వీరు రెండు సంవత్సరాల కాలం అధ్యక్షులుగా ఉండి ఆ తర్వాత రెండుసంవత్సరాలు జరిగిన తర్వాత ఇప్పుడు ఒక ప్రకటన చేయబూనడంలో వేరే ఉద్దేశ్యం ఏదయినా ఉన్నదని ఎవరయినా గ్రహింపగలరు. తమ కాలంలో జరిగిన లెక్కలను తమ హయాంలోగాని గడచిన రెండు సంవత్సరాలలో గాని ఎందుకు ఆడిట్ చేయించలేదని తమ రాజీనామాకుగల వాస్తవకారణాలను యెందుకు వెల్లడించలేదని స్థానికులు అనుకుంటున్నారు. ఇక సంఘానికి వేరే ఆస్తి యేమీలేదని అనడంలో ఒక తడవ ప్రభుత్వము నుండి పొందిన రుణం తీర్చనిది మళ్ళీ ఎలారుణం లభిస్తుంది? ఈ యదార్థము వారికి తెలియనిదికాదు. ఈ గ్రామ శ్రీ సర్‌పంచ్‌గారు బజారుధర కన్న క్వింటల్‌కు ఒక రూపాయి చొప్పున యెక్కువధరకు ధాన్యమును 200 క్వింటల్‌లు అమ్మిన విషయము గూడా ఈ సంఘసభ్యులకు తెలియనిదికాదు.

1960లో ఈ సంఘం స్థాపించబడి నిరాఘాటంగా నడుపబడుతున్నది. ఈ గ్రామానికి కరెంటుకు గూడా మంజూరి వచ్చి బియ్యం పట్టడానికయి పలువురు హల్లర్లు పెట్టుకొనుచున్నారు. గ్రామానికి విద్యుచ్ఛక్తిని ఇచ్చిన ఈ సహకార సంఘానికి యెట్టి ఇక్షేపణలేదని రహస్యంగా వాసి ఇచ్చినది గూడా శ్రీ పరమేశ్వరయ్యగారే. దీని పైననే సంఘసభ్యులు విస్మయము చెంది చట్టరీత్యా ఒక తీర్మానంచేసి ప్రభుత్వమునకు ఆక్షేపణ తెలిపినారు.

ఈమధ్యనే జిల్లా కామర్సు అండ్ ఇండస్ట్రీస్ సబ్‌రిజిస్ట్రారు మరియు ఘనపురం సమితి ఇండస్ట్రీస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు ఈ సంఘ వ్యవహారములను పరిశీలించి యెట్టి లోటులేదని ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వ ఆడిటర్ల ద్వారా సంఘపు లెక్కలు ఆడిట్ చేయబడి సక్రమంగా నిర్వహింపబడుచున్నది.

....—

రంగాపూర్ వద్ద అధునాతన వేధశాల

వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభించబడే సూచన

హైదరాబాదు, అక్టో 6

రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు 80 మైళ్ల దూరానగల రంగాపూర్ సమీపాన వచ్చే ఫిబ్రవరిలో ఆగ్నేయాశియాలోకెల్ల అతి శక్తివంతమైన కొత్త ఖగోళ వేధశాల ఏర్పాటవుతుందని తెలుస్తున్నది. ఇందుకై భవనాల నిర్మాణం సాగుతున్నది. అమెరికా నుండి తెప్పించే యంత్రాలు నవంబరులో హైదరాబాదు చేర్తాయి.

నస్మానియా విశ్వవిద్యాలయం అస్ట్రానమీ శాఖ ఆధ్వర్యాన ఈ వేధశాల నిర్వహించబడుతుంది.

మాంచెస్టర్‌లోని అస్ట్రానమీ నిపుణుడు ఈ వేధశాల ప్రారంభోత్సవానికై ఇక్కడికి రానున్నట్లు కూడా ఉస్మానియా వైస్‌ఛాన్సలర్ డా॥ డి. ఎస్. రెడ్డి తెలియజేశారు.

.....

విద్యా సంస్థలకు ముఖ్య యంత్రం

లండన్, అక్టో 6

గంటకు 19,000 సీమ సున్నం ముక్కలనూ, 81,000 లక్కకడ్డీలనూ తయారుచేసేయంత్రాన్ని బెడ్‌ఫర్డులో కాస్మిక్ కేయన్ లిమిటెడ్ నెలకొల్పినది. 25 దేశాలలోని విద్యాసంస్థలకు కొన్నికోట్ల సీమసున్నం ముక్కలనూ, లక్క కడ్డీలనూ సప్లయ్ చేస్తున్నది ఈ సంస్థ.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ హైదరాబాదుఎ.పి

ఫోన్ నెంబరు 42262

6-10-1964

సన్న బియ్యం		
దొడ్డుబియ్యం		
బియ్యం అక్కుకూ		
నెంబర్ బియ్యం		
గొట్టెబియ్యం		
తెల్లజొన్నలు	85-00	90-00
పచ్చ జొన్నలు	77-00	80-00
చట్టి జొన్న	81-0085-	00
యెర్రజొన్నలు		74-00
కందులు పెద్దవి	108-00	106-00
కందులు చిన్నవి	98-00	100-00
పెసలు కొత్తవి	80-00	84-00
మినుములు	68-00	78-00
శనిగలు	108-00	110-00
తెల్లము	66-00	90-00
మిర్చి	180-00	225-00
చింతపండు	85-00	100-00
ఉలువలు	68-00	75-00
ఉల్లిగడ్డ పా॥	40-00	54-00
తెల్ల ఉల్లిగడ్డ		82-00
బస్సీగొడుమలు	120-00	135-00
ఎర్రగొడుమలు	100-00	120-00
మక్కగొడుమలు	108-00	100-00
కుసుమలు	77-00	78-00
నువ్వులు	168-00	170-00
ఇలాతిపప్పుచిన్న	80-00	189-00
ఇలాతిపలుకుపెద్దది	165-00	170-00
ఆముదాలు	79-00	88-00
పత్తిగింజలు	40-00	47-00
నూనె (10 లోగ్రా॥		81-50
కందిపప్పు	188-00	140-00
చిన్న కందిపప్పు	180-00	185-00
మినపపప్పు		92-00
పెసరపప్పు	115-00	116-00
సెనిగపప్పు	128-00	182-00
ఎర్రబొబ్బెర్లు		64-00
సిరిసెనగపప్పు		128-00
దనియాలు కొ॥	185-00	295-00
యిలాతికాయ కొ॥	45-00	60-00
కల్నిపిండి		81-50
ఎరండి కల్ని		22-00
పసుపు	160-00	170-00
ఆముదం		20-50
ఆవాలు	116-00	120-00
మక్కజొన్నలు		68-00

న్యూఢిల్లీ, అక్టో 6

భారతదేశాన్ని గురించి సోవియట్ చిత్రకారుడు ఎస్. పి. పొతకెంకో చిత్రించిన చిత్రాల ప్రదర్శన ఒకటి తిరువాన్కూర్ భవనంలో గత వారములో ప్రారంభింపబడ్డది. సోవియట్ రాయబార కార్యాలయ సాంస్కృతిక శాఖ ఈ ప్రదర్శనను ఏర్పాటుచేసింది. 81 చిత్రాలు యిందులో వున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్టేట్/ఎన్‌పిఎ/64-65

దిగువ సుచారించిన స్టోర్సులసప్లయికి డూప్లికేట్‌లో పేర్కొనుచు సీల్డు లోయస్టు కొటేషన్లు కోరబడుచున్నవి.

నెంబర్	టెండర్ ఎంక్వయిరీ నెం. మరియు స్టోర్స్	ముంగింపు తేది మరియు సమయం	తెరచే తేది మరియు సమయం	టెండర్ ఫారం ఖరీదు	టెండర్ ఫారం అమ్మే ఆఖరు తేది	
					స్థానికం	పైటివారికి
1.	38/Chem. C/ 64-65/161: వివిధ సైజులవుడెన్ సామాన్లైంక్స్ సప్లయికి.	22-10-1964 గంటకు	22-10-1964 గంటకు	2-0 సా॥ 4-08	3-0 రు. పై	31-10-1964 17-10-1964

నోటు: స్పెసిఫికేషన్లు మరియు మామూలు నిబంధనల వివరములనిచ్చే టెండర్ ఫారములను డైరెక్టర్, సెంట్రల్ స్టోర్స్ పర్చేజ్ డిపార్టుమెంట్ హైదరాబాద్‌నుండి డైరెక్టర్ సెంట్రల్ స్టోర్స్ పర్చేజ్ డిపార్టుమెంట్ ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ వద్దుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్‌లో డిమాండ్ డ్రాఫ్టు లేక దిగువ అకౌంట్స్‌వద్దుకు చలాన్ ద్వారా చెల్లించి పొందవచ్చును.

మేజర్ హెడ్: XX సప్లయిస్ అండ్ డిస్పోజల్స్

మైనర్ హెడ్: (ఎ) సప్లయిస్ అండ్ డిస్పోజల్స్ ఇతర మిస్ లేనియస్ రసీదులు.

సబ్ హెడ్: సెంట్రల్ స్టోర్స్ పర్చేజ్ డిపార్టుమెంట్.

వివరములు: టెండర్ ఫారం అమ్మకం నెం.

(సం) బి. ఎఫ్. డిటియా

డైరెక్టర్

సెంట్రల్ స్టోర్స్ పర్చేజ్ డిపార్టుమెంట్

బషీర్‌బాగ్, హైదరాబాద్-29

శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థాన కార్యాలయము యాదగిరిగుట్ట

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియచేయునదేమనగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థాన గోశాల ఆవులు, కోడెలేగలు మరియు పెయ్యలేగలు అందు ఒంగోలు, దేవుని మరియు తెలంగాణా జాతు వగలవి ది. 28-10-64 బుధవారం మధ్యాహ్నం గం॥ 2-30లకు గోశాల ఆవరణలో దేవస్థాన కార్యదర్శిగారు బహిరంగముగా వేలము వేయుదురు.

కావున యిష్టమున్నవారు పై తేదీన వేలములో పాల్గొని సవాలు చేయవచ్చును. సవాలు సేబారా అయిన వెంటనే అట్టి అభ్యర్థి సవాలు మొత్తము డబ్బు చెల్లించి పశువులను తీసికొనిపోవలసియుండును.

(సం) వై. బసవయ్య

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ది. 21-9-1964

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ సెక్రెటేరియట్

ప్రకటన

అత్యధిక వర్షములవల్ల 28-9-1964 తేదీన వేలం చేయకుండా వున్నట్టి దిగువ అంశములను 8-10-1964 ఉ॥ 11-0 గం॥ ప్రారంభించి వేలం వేయబడును:-

1. నవారు ఫ్రేమ్స్‌గల మంచములు.
2. రివర్ ఫ్రేమ్స్‌గల మంచములు.
3. ఈజీచైర్స్.

అమ్మకం నిబంధనలు:

1. పాట కొట్టివేయబడిన వెంటనే అమ్మకం పైకంలో 25% తక్కువ కానట్టి అడ్వాన్సు పైకం చెల్లించుటకు పాటదారు (ప్రయివేట్ లేక పబ్లిక్ ఆఫీషియల్) సిద్ధపడియుండి పాట పాడవలెను.
2. వేలం ప్రారంభమునకు ముందు కోరబడిన పైకం రు. 20/- పాటదారు డిపాజిట్ చేయవలెను.
3. ఎక్కువ పాటదారే కొనేవ్యక్తి ఏదయిన వివాదం సంభవించేయెడల వస్తువులను తిరిగి అమ్మబడును.
4. కొన్నట్టి పూర్తిపైకం చెల్లించకుండా లాట్ తీసుకొని వెళ్ళుటకు వీలులేదు.
5. కాంపిటెంట్ అధికారిచే అమ్మకం ఖాయపరచిన ఉత్తర్వు అందిన తేదీ నుండి వారంరోజులలోపు అన్నిలాట్లు తీసుకొని వెళ్ళవలెను. లేనియెడల మొదలు కొన్నవారి బాధ్యతపైన తిరిగి అమ్మకం జరుగును మరియు అడ్వాన్సు స్వాధీనపరుచుకోబడును.

నోటు:- ముందుగా స్టేట్ లెజిస్లేచర్ కార్యదర్శి యొక్క అనుమతి పొందియున్న యెడల ప్రత్యేక సందర్భములలో లాట్లు తీసుకొని వెళ్ళుటకు వారంరోజులకు పైగా అనుమతించుటకు పరిశీలించబడును.

6. లాట్లుకొన్నవారు అట్టివాటిని తీసుకొనివెళ్ళేటప్పుడు అతనివల్ల కాని, లేక ఏజంట్లు పనివారివల్ల ప్రభుత్వఆస్తి, లేక తనఆస్తికి, లేక మూడవపార్టీ యొక్క ఆస్తికి ఏవిధమైన నష్టం పాడుఅయ్యేయెడల అట్టివాటికి కొన్నవారే బాధ్యులగుదురు.

(సం.) ఎమ్. కె. శాస్త్రి,

వార్డన్ పాత లెజిస్లేచర్స్ క్వార్టర్స్ అండ్ హాస్టల్స్,

హైదర్‌గూడ, హైదరాబాద్,

నేడే చూడండి

బసంత్ సెలెక్టు

హైదరాబాద్ బొలారం

ఆటలు: 2-30, 6-15, 9-30

6వ సంయుక్త వారం

ఫిల్మాసియాస్:

దూజ్-క-చాంద్

కా॥ అశోక్‌కుమార్, భారత్‌భూషణ్, బి. సరోజాదేవి, చంద్రశేఖర్, ఉల్హాస్, మురాద్, తివారి, సులోచన, అజా, రత్నా, ఆగ.

దర్శకత్వం: నితిన్ బోస్ సంగీతం: రోషన్

పాటలు: సాహిర్.

నౌరంగ్ అలంకార్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30: 9-30.

రీగల్ - బౌరంగాబాద్

—విజయ రిలీజ్.

9-10-64న మ॥ 12-30 కు విడుదల

రతన్ మోహన్ వారి:

ఆయా తూఫాన్

(సగభాగం ఈస్ట్‌మన్ కలర్‌లో)

కా॥ దారాసింగ్, హెలెన్, అన్వర్, ఇందిర, మారుతి, జీవన్‌కళ, ప్రపంచ ప్రఖ్యాత మల్లయుద్ధనిపుణులు: ఖ్వారన్-వన్-పెక్జి, తిలోక్ సింగ్, కింగ్‌కాంగ్, రే-అపోలెన్

అశోక్-హైదరాబాద్ మనోహర్-సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

ఇప్పుడు క్రిక్కిరిసిన థియేటర్లతో నడుస్తున్నది:

స్టేట్ దీపక్ మోహన్

బౌరంగాబాద్ లాతూర్ నిజామాబాద్

R-M-ART PRODUCTIONS Presents

AAYA TOOFAN

—జగత్ పిక్చర్స్ రిలీజ్

సెంట్రల్ రైల్వే ప్రకటన

1-10-1964 నుండి అమలులోకి వచ్చిన సెంట్రల్ రైల్వే పూర్తి టైమ్‌టేబుల్స్‌లోని దిగువ సవరణలు గమనించగలరు. ముద్రితమైన తప్పులకు విచారించు చున్నాము.

పేజి నెం.	టేబుల్ నెం.	ట్రయిన్ నెం.	స్టేషన్	సరైన వేళ		అచ్చు తప్పు	
					గం.	ని.	గం. ని.
45	1	357	ఒరైల్లాగంజ్	బ	8-	7	8- 8
			మండిదీప్	బ	8-	35	8-27
			మిస్రోద్	బ	8-	56	8-51
			హబీబ్‌గంజ్	బ	9-	18	9-12
45	1	355	భోపాల్	చే	21-	00	20-50
				బ	21-	35	21-20
			సుఖ సివానియ	బ	21-	57	21-42
			దేవన్‌గంజ్	బ	22-	24	22- 9
			సలామత్‌పూర్	బ	22-	40	22-25
			పాంచి	బ	22-	58	22-49
			విదిశా	బ	23-	11	23- 7
			సుమెర్	బ	23-	42	23-38
48	2	60	న్యూఢిల్లీ	బ	7-00		—
			ఢిల్లీ స్టేషన్‌కు ఎదురుగా చూపబడిన తీసివేసిన సమయం.		7-00		
50	2	358	భోపాల్	చే	18-	5	18-55
50	2	356	"	చే	7-	15	7-00
			"	బ	7-	50	7-30
			హబీబ్‌గంజ్	బ	8-	02	7-42
			మిస్రోద్	బ	8-	14	7-55
			మండిదీప్	బ	8-	30	8-12
			ఒరైదుల్లాగంజ్	బ	8-	59	8-49
			బచ్చేరా	బ	9-	22	9-12
			బద్ని	బ	10-	16	10- 6
			హసంగాబాద్	బ	10-	41	10-31
			పావర్ ఖేడ్	బ	11-	22	11-12
			ఇటార్సి	చే	11-	50	11-40
52	2	58	మన్మాడ్	బ	1-	52	1-25
54	3	387	సలీచౌకరోడ్	బ	22-	29	22- 9
54	3	387	గాదర్వార	బ	23-	33	23- 3
61	9	13	బిగ్వాన్	బ	14-	07	—
64	10	14	బిగ్వాన్	బ	13-	28	—
66	12	32	తాండూర్	బ	23-	36	22-36
71	18	523	మాణిక్‌పూర్	చే	4-	50	4-50
			ఇటార్సికి కనెక్టింగ్ రైలు	బ	8-	00	8-35
77	33	J	నాగపూర్	బ	14-	10	1-10
77	32	452	వరాసియ	బ	8-	10	8-10
			సౌత్ యీస్టర్న్ రైల్వే నుండి కనెక్టింగ్ రైలు	చే	7-	38	7-38
77	32	454	వరాసియ	బ	19-	20	19-20
			సౌత్ యీస్టర్న్ రైల్వే నుండి కనెక్టింగ్ రైలు	చే	18-	18	18-23
79	35	566	పర్భణి జంక్షన్	చే	12-	41	13- 5
				బ	12-	56	13-25
			పింగ్లి	బ	13-	16	13-43
			మిర్ఖేల్	బ	13-	45	13-56
			పూర్ణా జంక్షన్	చే	14-	15	14-20
79	35	564	సార్వాడి	బ	13-	12	13- 2
79	35	587 డౌన్ ట్రయిన్ నెంబరు క్రింద శీర్షికను పూర్ణా-మన్మాడ్ ప్యాసిజర్‌కు బదులు పూర్ణా-పర్లీ వైద్యనాథ్ ప్యాసింజర్‌గా చదువుకోవలెను.					
82	38	పర్లీ వైద్యనాథ్-పూర్ణా మిక్స్‌డ్ రైలు నెం. 588.					
84	42	కురుడ్‌వాడి స్టేషన్ తర్వాత 9 LK నెం. రైలు క్రింద కనెక్షన్ కాలంలో కనుపించే 10-55 తీసివేయుట.					
88	49	661	షియోపూర్ కలన్	చే	16-	15	15-15
90	55	L-5	శివాజీనగర్	బ	10-	27	10-29

Edited Printed and Published by N. Narotham Reddy MA for the Golkonda Publications Ltd., Golkonda Prining Press Hyedrabad.] A- P.]